జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్టీ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 16 సంచిక 22 విశాఖపట్నం గురువారం 14 సెప్టెంబరు 2023 8 పేజీలు వెల : 5.00

# ఏపీ వైద్య విద్యారంగంలో నవశకం..

## ఐదు వైద్య కళాశాలలు ప్రారంభించనున్న సి.ఎం జగన్




అమరావతి, : ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య రంగ చరిత్రలో ఆవిష్కృతం కానున్న నవశకంలో ఎంఈఐఎల్ భాగస్వామ్యమైంది. ఈ నెల 15న ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన ఐదు వైద్య కళాశాలను ప్రారంభించనున్నారు. వీటిలో విజయనగరం వైద్య కళాశాలను ప్రత్యక్షంగా ప్రారంభిస్తుండగా, నంద్యాల, మచిలీపట్నం, ఏలూరు, రాజమహేంద్రవరం వైద్య కళాశాలలను వర్చ్యువల్ గా ప్రారంభిస్తారు. వీటిలో మచిలీపట్నం, ఏలూరు, రాజమహేంద్రవరం వైద్య కళాశాలలను ఎంఈఐఎల్ నిర్మించింది. ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఒక వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా 17 నూతన వైద్య కళాశాలల స్థాపనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వీటిలో ఐదు కళాశాలలు భారత వైద్య విద్యా మండలి (ఎంసిఐ) అనుమతి పొంది నీట్ పరీక్ష ద్వారా అర్హత సాధించిన వారిని వైద్య కోర్సులో చేర్చుకుని ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాయి. ఒక్కో కళాశాలలో 150 మంది విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించేందుకు చేరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైద్య విద్యా రంగం, ఆరోగ్య సంరక్షణ లో ఒక ముఖ్యమైన మైలు రాయిని దాటటంలో ఎంఈఐఎల్ భాగస్వామ్యం కావటం విశేషం.

**మూడు పూర్తి.. తొమ్మిది వివిధ దశల్లో**

గత శతాబ్ది కాలంలో రాష్ట్రంలో 11 వైద్య కళాశాలలు ప్రభుత్వ రంగంలో ఏర్పాటు అయ్యాయి. ప్రస్తుతం 17 వైద్య కళాశాలలు ఏర్పాటు అవుతున్నాయి. ఇందులో రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం వైద్య కళాశాలల నిర్మాణాన్ని ఎంఈఐఎల్ త్వరితగతిన పూర్తి చేసింది. పిడుగురాళ్ల, బాపట్ల, మార్కాపురం, మదనపల్లి, అనంతపురం, పెనుగొండ, తిరుపతి, అమలాపురం, పాలకొల్లులో వైద్య కళాశాలలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి.

(మిగతా 5లో..)



## ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ బ్రోచర్‌ను విడుదల చేసిన జగన్

తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షపై సమీక్ష నిర్వహించారు. అనంతరం సీఆర్‌డీఏపై కూడా సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు, పలువురు అధికారులు పాల్గొనున్నారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ రూపొందించిన బ్రోచర్‌ను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విడుదల చేశారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా అనే అంశంపై ఈ బ్రోచర్‌లో వివరించారు..

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచే అత్యధిక బిలియనీర్ ఎంపీలు..



ఢిల్లీ: ప్రజా ప్రతినిధులు.. ప్రజా సేవకులు.. కుబేరులు..బిలియనీర్లు.. వీరంతా వేరు వేరు కాదు. ఇదంతా గతం ఇప్పుడు వీరిలోనే వారున్నారు. వారిలోనూ వీరున్నారు. మనం మాట్లాడుకుంటున్నది దేశవ్యాప్తంగా ఉన్న ప్రజా ప్రతినిధుల గురించి కాదు. మన తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంపీల గురించి. అవును, భారత దేశంలోని ఎంపీలలో బిలియనీర్లు ఎక్కువ మంది మన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచే ఉన్నారట.అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్), నేషనల్ ఎలక్షన్ వాచ్ (న్యూ) దేశవ్యాప్తంగా 776 లోక్‌సభ, రాజ్యసభ స్థానాల్లో 763 మంది సిట్టింగ్ ఎంపీల ఆస్తుల విశ్లేషణలో దేశంలోనే అత్యధిక బిలియనీర్లు ఉన్న ఎంపీలు తెలంగాణేనని తేలింది. దేశంలో అత్యధిక బిలియనీర్ ఎంపీలను కలిగి ఉన్న రాష్ట్రం తెలంగాణ అని తేలింది.అత్యధిక ఆస్తులు కలిగిన 24 మంది తెలంగాణ ఎంపీల మొత్తం ఆస్తులు రూ. 6,294 కోట్లు అని తేల్చి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 36 మంది ఎంపీల మొత్తం ఆస్తులు రూ. 5,427 కోట్లు ఉంటుందని తాజా నివేదికలో తెలిపారు.

## నేను చెప్పిందే వేదం..

## నా మాటే శాసనం...?!



(వివరాలు 5లో..)

## హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్..

### మంగళవారం కి వాయిదా




అమరావతి : స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఏపీ అధినేత చంద్రబాబు రిమాండ్ లో ఉన్న సంగతి తెలిసిందే. దీంతోపాటు ఈ నేపథ్యంలో చంద్రబాబు తరపు లాయర్లు ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటషన్ పై విచారణ హైకోర్టులో ప్రారంభమయింది. ఈ కేసులో చంద్రబాబుపై ఎఫ్ఐఆర్ ను కొట్టేయాలని ఆయన తరపున వాదిస్తున్న సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోర్టును కోరారు. మాజీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబును అరెస్ట్ చేసే ముందు రాష్ట్ర గవర్నర్ అనుమతి తీసుకోలేదని ఆయన చెప్పారు. చంద్రబాబుపై విచారణ ప్రాథమిక దశలో ఉందని ఆయనకు బెయిల్ ఇవ్వొద్దని ఏఏజీ పొన్నవోలు కోర్టును కోరారు. ఈ క్రమంలో ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని హైకోర్టు ఆదేశించింది. ఇరువైపుల వాదనలను పూర్తిగా వినాల్సి ఉందని చెప్పాంది. తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి వాయిదా వేసింది. అయితే సీఐడీ కస్టడీకి చంద్రబాబును ఇవ్వొద్దని కోర్టును లూథ్రా కోరారు. ఆయన వినతి పట్ల సానుకూలంగా స్పందించిన కోర్టు వచ్చే సోమవారం వరకు చంద్రబాబును సీఐడీ కస్టడీకి ఇవ్వొద్దని ఆదేశాలు జారీ చేసింది.

## చంద్రబాబును పవన్ కలవడం ఒక సింపతీ డ్రామా..

### టీడీపీ నేతలపై సజ్జల రామకృష్ణారెడ్డి సెటైర్లు



(వివరాలు 5లో..)




# కర్నూల్‌కు హైకోర్ట్ తరలింపు..!




అమరావతి,: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన ఎన్నికల వ్యూహాలకు పదును పెడ్తున్నారు. ముందస్తు ఎన్నికలు వస్తాయంటూ ఊహాగానాలు చేస్తున్న తరుణంలో సిఎం జగన్ తనదైన శైలిలో ఎన్నికల ఎత్తగడలు వేయబోతున్నారు. గతంలోనే తమ విధానం మూడు రాజధానులంటూ చెప్పిన వైఎస్ జగన్ ఎన్నికల ముందు ఆ నినాదాన్ని ఆచరణలో పెట్టే దిశగా అడుగులు వేస్తున్నారు. ఒక అంచనా ప్రకారం డిసెంబర్ మాసంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ముందస్తు ఎన్నికలు వస్తాయని విశ్లేషకులు చెబుతున్నారు. డిసెంబర్‌లో ఎన్నికలు అంటే అక్టోబర్ చివరి నాటికి ఎన్నికల నోటిఫికేషన్ రావాల్సి ఉంది. సరిగ్గా ఎన్నికల నోటిఫికేషన్ రావడానికి కొద్ది రోజుల ముందుగా మూడు రాజధానుల అంశాన్ని రాజకీయ తెరపైకి తీసుకురానున్నారు. ఈసారి కేవలం ప్రచారానికి పరిమితం కాకుండా ఆచరణలోనూ కొన్ని నిర్ణయాలు చేయనున్నారు. అందులో భాగంగా కర్నూల్‌కు హైకోర్ట్ తరలింపు ప్రక్రియను ప్రారంభించనున్నారు. ముందుగా హైకోర్టును కర్నూల్‌కు తరలించాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేస్తుంది.

## మోసపూరిత అరెస్టులతో ఎంతో కాలం మోసం చేయలేరు:మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో రిలే నిరహారదీక్షలు చెప్పాట్టారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నందివాడ మండల నాయకులు రిలే నిరహారదీక్షలు చేస్తున్న వారికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆక్రమంగా అరెస్టు చేసి సైకో జగన్ ఆనందం పొందుతునరని, ఇలాంటి మోసపూరిత అరెస్టులతో భయపడే ప్రస్తకే లేదని, ఆక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి, వెంటనే చంద్రబాబు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి షేక్ ముజాహిద్, సర్పంచ్ కాకర్ల సురేష్, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు షేక్ జానీషరీఫ్, మజ్జాడ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు


## కొత్తగా 294 పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ

చౌడేపల్లి మండలం, ప్రజాపాలన న్యూస్: చౌడేపల్లి మండలం, మండల పరిషత్ కార్యాలయంలో, వై ఎస్ ఆర్ నూతనంగా మంజూరు కాబడిన పెన్షన్లు, కొత్తగా 294 పెన్షన్లు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, ధర్మవరం నియోజకవర్గ పరిశీలికులు, శ్రీ పెద్దిరెడ్డి పెద్దిరెడ్డి అన్నగారు, మంత్రివర్యులు వ్యక్తిగత సహాయకులు, శ్రీ మునితుకారం గారు, రాష్ట్ర దృశ్య కళా అకాడమీ స్టేట్ డైరెక్టర్, శ్రీ అంజి బాబు అన్నగారు,జడ్పిటిసి సభ్యులు శ్రీ దామోదర్ రాజుగారు, ఎంపీపీ శ్రీ గాజుల రామ్మూర్తి గారు, వైస్ ఎంపీపీ శ్రీ నరసింహ యాదవ్ అన్నగారు, శ్రీ సుధాకర్ రెడ్డి గారు, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కృష్ణారెడ్డి గారు, స్టేట్ డైరెక్టర్, శ్రీ లడ్డు రమణగారు,కో ఆప్షన్ సభ్యులు శ్రీ సాదిక్ భాషా గారు, ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ చైర్మన్ శ్రీ కళ్యాణ్ భరత్ గారు, సింగల్



విండో అధ్యక్షులు శ్రీ రవిచంద్ర రెడ్డి గారు, రాష్ట్ర కాపు యువ అధ్యక్షుడు శ్రీ మిదింటి కిషోర్ గారు, సచివాలయాల మండల కన్వీనర్, శ్రీ శ్రీమతి రుకు ణ మ్మ గారు, సర్పంచులు, శ్రీ వరుణ్ భరత్ గారు, శ్రీ ఓబుల్ రెడ్డి గారు, శ్రీ సంషీర్ భాష గారు, శ్రీ భాగ్యలత గారు, శ్రీ శ్రీమతి లక్ష్మీదేవమ్మ గారు, ఎంపీటీసీలు, శ్రీ శ్రీమతి రూప రేఖ , శ్రీ శ్రీ రాములు రమేష్ గారు,నాయకులు, గోవింద్ గారు, చంద్ర గారు, రమణ గారు, జనజీవన్ రెడ్డి గారు,హరినాథ్ గారు, శంకరప్ప గారు,వాలంటరీస్, సచివాల సిబ్బంది,వైఎస్ఆర్సిపి అభిమానులు, నాయకులు,ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. , మండల పరిషత్ కార్యాలయంలో, వై ఎస్ ఆర్ నూతనంగా మంజూరు కాబడిన పెన్షన్లు, 294 పెన్షన్లు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, ధర్మవరం నియోజకవర్గ పరిశీలికులు, శ్రీ పెద్దిరెడ్డి పెద్దిరెడ్డి అన్నగారు, మంత్రివర్యులు వ్యక్తిగత సహాయకులు, శ్రీ మునితుకారం గారు, రాష్ట్ర దృశ్య కళా అకాడమీ స్టేట్ డైరెక్టర్, శ్రీ అంజి బాబు అన్నగారు,జడ్పిటిసి సభ్యులు శ్రీ దామోదర్ రాజుగారు, ఎంపీపీ శ్రీ గాజుల రామ్మూర్తి గారు, వైస్ ఎంపీపీ శ్రీ నరసింహ యాదవ్ అన్నగారు, శ్రీ సుధాకర్ రెడ్డి గారు, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శ్రీ కృష్ణారెడ్డి గారు, స్టేట్ డైరెక్టర్, శ్రీ లడ్డు రమణగారు,కో ఆప్షన్ సభ్యులు శ్రీ సాదిక్ భాషా గారు, ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ చైర్మన్ శ్రీ కళ్యాణ్ భరత్ గారు, సింగల్ విండో అధ్యక్షులు శ్రీ రవిచంద్ర రెడ్డి గారు, రాష్ట్ర కాపు యువ అధ్యక్షుడు శ్రీ మిదింటి కిషోర్ గారు, సచివాలయాల మండల కన్వీనర్, శ్రీ శ్రీమతి రుకు ణ మ్మ గారు, సర్పంచులు, శ్రీ వరుణ్ భరత్ గారు, శ్రీ ఓబుల్ రెడ్డి గారు, శ్రీ సంషీర్ భాష గారు, శ్రీ భాగ్యలత గారు, శ్రీ శ్రీమతి లక్ష్మీదేవమ్మ గారు, ఎంపీటీసీలు, శ్రీ శ్రీమతి రూప రేఖ గారు, శ్రీ శ్రీ రాములు గారు, శ్రీ రమేష్ గారు,నాయకులు, గోవింద్ గారు, చంద్ర గారు, రమణ గారు, జనజీవన్ రెడ్డి గారు,హరినాథ్ గారు, శంకరప్ప గారు,వాలంటరీస్, సచివాల సిబ్బంది,వైఎస్ఆర్సిపి అభిమానులు, నాయకులు,ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న కొత్త పార్టీకి సభ్యత్వ నమోదు కార్యక్రమం




బద్వేల్ : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న కొత్త పార్టీకి 10 రూపాయల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బద్వేల్ పట్టణంలోని వివిధ సంఘ నాయకులను సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కొత్త పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు ముండ్లపాటి పిచ్చయ్య ఆధ్వర్యంలో 150 సంతకాల సేకరించిన సందర్భముగా పిచ్చయ్య మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తిస్థాయిలో పూర్తి చేస్తానని అందుకు బహుజనులు అంతా సహకరిస్తున్నారని తెలిపారు

## పార్స్ ఆధ్వర్యంలో రాబోయే కొత్త రాజకీయ పార్టీ కి..

### పుంగనూరు నుండి కె. షణ్ముగ, హరీష్ కుమార్





విజయవాడ 13 సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి కె.షణ్ముగ ని అధ్యక్షులుగా హరీష్ కుమార్ ని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఏ బలరాం నియమించారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన కె.షణ్ముగ, హరీష్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్సర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కె.షణ్ముగ, హరీష్ కుమార్ కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

### కడప జిల్లా మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా గాలి సాహెబ్ గారి మహబూబ్ షరీఫ్



విజయవాడ 13 సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి గాలి సాహెబ్ గారి మహబూబ్ షరీఫ్ ని మైదు కూరు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులుగా ముండ్లపాటి పిచ్చయ్య నియమించారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన, గాలి సాహెబ్ గారి మహబూబ్ షరీఫ్ కి శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్సర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా గాలి సాహెబ్ గారి మహబూబ్ షరీఫ్ కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి: జనసేన ఆర్‌కె




గుడివాడ : అత్యవసర పరిస్థితుల్లో బిళ్ళపాడుకు చెందిన చంద్రాల ఉషాకాల్యాణికి అపరేషన్ నిమిత్తం కావలసిన బి పాటిటివ్ రక్తని అందించిన జనసేన సైనికుడు నాగరాజు ప్రాణదానం చేయడం అభినందనీయమాని జనసేన నాయకుడు డా॥మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఏరియా అసుపత్రిలో బిళ్ళపాడు గ్రామానికి చెందిన ఉషాకాల్యాణి రక్త అవసరం అవడంతో ఫోనులో సంప్రదించడం జరిగిందన్నారు. అమె అవసరమైన రక్తని జనసేన నాయకుడు నాగరాజు రక్తదానం చేశారన్నారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే నినాదంతో గుడివాడ పట్టణంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడానికి యువత సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. యువత లేనిపోని అపోహాలు విడనాడి రక్తదానం చేసే ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప, చరణ్‌తేజ్, గంటా అంజి, సురేష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలకు గొల్లపల్లి విద్యార్థులు ఎంపిక

నూజివీడు, సెప్టెంబర్ 13, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబడ్డీ జూనియర్ బాలుర విభాగంలో కిరణ్, రాఘవ, రాజేష్ లు ఎంపిక కాగా సీనియర్ కబడ్డీ బాలుర విభాగంలో విజయ కుమార్, నిఖిల్ లు ఎంపికైనారు. జూనియర్ ఖో ఖో విభాగంలో కిరణ్, సీనియర్ ఖో ఖో విభాగంలో భవానీ ప్రసాద్, ఉగ్ర లు కాగా జూనియర్ షటిల్ విభాగంలో జగదీష్ ఎంపికైనారు. జూనియర్ కబడ్డి బాలికల విభాగంలో మేఘన, శ్రీజ, దేవిశ్రీ, ఉమా మహేశ్వరి లు, సీనియర్ కబడ్డిలో ఇందు, జూనియర్ ఖో ఖో లో ధనుశ్రీ, సమీర, సీనియర్ ఖో ఖో లో జోష్న, వాసవి లు, జూనియర్ టెన్నికాయిట్ లో శరణ్య ఎంపికైనట్లు ఆయన తెలిపారు. వీరందరూ ముసునూరు మండలంలోని ముసునూరు జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగే నియోజక వర్గ స్థాయి ఆటల పోటీల్లో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుని రాధికా రాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రిలే నిరాహార దీక్షలు...

తిరుపతి జిల్లా,చంద్రగిరి మండలం సెప్టెంబర్ 13, (ప్రజాపాలన న్యూస్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబును స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి చోటు చేసుకుందన్న కుట్రతో అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ చంద్రబాబుకు తోడుగా సైకో పాలనకు నిరసనగా “మేము సైతం” అంటూ తిరుపతి రూరల్ మండలం టిడిపి శ్రేణులు పార్టీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద బుధవారం రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ దీక్షా శిబిరంలో చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పాల్గొని తన సంఘీభావాన్ని తెలియజేశారు .ఉదయం నుంచి సాయంత్రం వరకు శిబిరంలోనే ఉంటూ నాయకులలో, కార్యకర్తల లో ఆత్మ స్థట్కర్యం నింపారు. వందలాది మంది అభిమానులు నిరాహార దీక్షకు తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులకు కానీ, ప్రజల ఆస్తులకు గాని ఎలాంటి నష్టం వాటిల్లకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని తమ అధిష్టానం ఆదేశించిందంటే వారికి వున్న ఉన్నత విలువలు ఏమిటో తెలుస్తూ ఉందని చెప్పారు. సైకో జగన్ అభివృద్ధిని కోరుకునే చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయటానికి లండన్ నుంచే కుట్రపన్నినా, క్రమశిక్షణ కలిగిన టిడిపి శ్రేణులు ఏమాత్రం ఆగ్రహానికి పూనుకోలేదని గుర్తు చేశారు.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తో పాటు ఏడు రాష్ట్రాలలో సీమెన్స్ సంస్థ స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా యువతకు ఉత్తమ శిక్షణ అందించిందని ,ఆ రాష్ట్రాలలో ఎక్కడా జరగని అవినీతి మన రాష్ట్రంలోనే జరిగినట్లు మసీబూసి మారేడు కాయ చేయటం వైసిపి ప్రభుత్వ వక్రబుద్ధికి నిదర్శనంగా చెప్పవచ్చు అన్నారు. వైసిపి ఓడిపోతుందని ఎన్నికల సర్వేలు కోడై కూస్తున్న నేపథ్యంలో టిడిపి శ్రేణులలో ఆత్మస్థైర్యం దెబ్బతీయటానికి అధినాయకుడు చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేశారని దేశమంతా చర్చించుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ

కక్షతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారని, జాతీయస్థాయిలో పలు పార్టీల నాయకులు, మీడియా చెబుతుండటాన్ని ఆయన గుర్తు చేశారు. “సామాజిక సేవా బాధ్యత” కింద భావి భారత పౌరులైన యువతను సాంకేతిక నిపుణులుగా తయారు చేయటానికి తాము సేవా భావంతో ముందుకు వచ్చామని, ఇందులో ఎలాంటి

అవినీతికి ఆస్కారం లేదని చెబుతున్న డీజి టెక్ కంపెనీ వ్యాఖ్యలను వైసీపీ ప్రభుత్వం ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని నాని ప్రశ్నించారు.నేటి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్ లో కూడా స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నుంచి నేటికీ కొనసాగుతుందని,అక్కడ జరగని అవినీతి ఏపీలో ఏవిధంగా జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా సాంకేతికా పరమైన శిక్షణ ఇచ్చి ఎందరో నిరుద్యోగ యువతకు చంద్రబాబు ఉద్యోగ అవకాశం కల్పించారని వివరించారు. చంద్రన్న ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే నెంబర్ వన్ గా నిలబెట్టాలని చూశారని చెప్పారు.అయితే ఉన్న పరిశ్రమలను దౌర్జన్యాలతో

రాష్ట్రం నుంచి పారదోలి నిర్వీర్యం చేసిన దానికి తోడు యువతను మరింత కుంగ తీయడానికి ఆర్థిక నేరస్తుడైన , బెయిలు పక్షి జగన్ కంకణం కట్టుకున్న ట్లు తెలుస్తోందన్నారు.

సైకో ముఖ్యమంత్రి నియంత పోకడల వల్ల, రాష్ట్ర అభివృద్ధి అంటే పట్టని వైసీపీ మంత్రుల రెచ్చగొట్టే ప్రసంగాలతో రాష్ట్రంలో శాంతిభద్రతుల కు విఘాతం కలుగుతోంద ని నాని ఆవేదన వ్యక్తం చేశారు. సైకో జగన్ కు తోడు కొందరు అధికారులు కూడా సైకో విధానాన్ని అవలంబించడం బాధాకర మన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా,చట్ట వ్యతిరేకంగా, పోలీసు అధికారులపై ఒత్తిడి తెచ్చి చంద్రబాబును రిమాండ్ కు తరలించిన సీఎం జగన్ త్వరలో అభాసు పాలవుతారని నాని జోస్యం చెప్పారు.

అవినీతికి పాల్పడింది ఎవరో? రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించింది ఎవరో అన్న విషయాలను కాలమే నిర్ణయిస్తుందని తెలిపారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం పాలు చేసిన ముఖ్యమంత్రి జగన్ కు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

తమ అధినేత చంద్రబాబుకు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబుకు రాజ్యాంగం అన్నా, ప్రజాస్వామ్యం అన్నా గౌరవం ఉంది కాబట్టే శాంతియుత వాతావరణం లో నిరసనలను కొనసాగించాలని సూచించారని గుర్తు చేశారు.ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయొద్దని,శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని తమ నాయకులు తమకు పదేపదే చెప్పటం లోనే వారికి ప్రజా సంక్షేమం పైన ఉన్న ఆరాటం తెలుస్తా వుందన్నారు. రిలే నిరాహార దీక్ష కు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలువుతు న్నామన్నారు ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలానికి చెందిన వందలాది మంది కార్యకర్తలు మహిళలు పాల్గొనటం ఎంతో ప్రశంసనీయమన్నారు .ఇదే స్ఫూర్తితో అందరం కలిసికట్టుగా ఆత్మస్థైర్యంతో మన చంద్రబాబు నాయుడు రిమాండ్ నుంచి విడుదలయ్యే వరకు కొనసాగిద్దాం అన్నారు.

## వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుకరణ



ప్రజా పాలన ,(ఎస్ఆర్ పురం- ప్రతినిధి):ఎస్ఆర్ పురం మండలం 49 కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో భారత ప్రభుత్వ వినియోగదారుల సంబంధిత ఆహార మరియు ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు పోటీలో గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందించారు. వస్తువులను కొనుగోలు చేసి ముందు నాణ్యత పరిమాణాలను అనగా ఐ.ఎస్.ఐ మార్క్ చూసుకొని కొనుగోలు చేయాలని కలుషిత ఆహార వస్తువులను వినియోగించడం వల్ల కలిగే అనర్థాలను అనారోగ్య పరిస్థితులను గురించి రాష్ట్ర పరిశీలకులు యుగంధర్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. అనంతరం గెలుపొందిన 9వ తరగతి విద్యార్థులు నవ్య శ్రీ, వంశీ ప్రియ గాయత్రి , హేమవతి లకు నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శాంతి ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో ధనుంజయులు, రెడ్డప్ప నాయుడు, చండీ ప్రసాద్ ,డాక్టర్ బండి ప్రభాకర్ రెడ్డి ,ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.

## 480 కొత్త పింఛన్లు పంపిణీ



భీమిలి ప్రజపాలనా సెప్టెంబర్ 13:విశాఖ జిల్లా భీమిలి ఆనందపురం మండలంలోనినూతనంగా 473 కొత్త పింఛన్ లు మంజూరైనట్లు ఎంపీడీవో లోవరాజు తెలిపారుఅర్హత ఉండి ఇటీవల కాలంలో దరఖాస్తు చేసుకున్న వివిధ గ్రామపంచాయతీలలో నూతనంగా మంజూరైన పింఛన్లను ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారులోడగలవానిపాలెంలో నూతనంగా 20 మందికి పింఛన్లు మంజూరైనట్లు స్థానిక సర్పంచ్ లోడగల రాజేశ్వరి రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పాండ్రంకి అప్పారావు,గ్రామ కార్యదర్శి అనురాధ ఎంపిటిసి రౌతు శ్యామల వెంకట్రావు, ఒకటవ వార్డ్ నెంబర్ అప్పలరాజు సచివాలయం సిబ్బంది నవీన్ వినోద్ పాల్గొన్నారు.వేములవలస సచివాలయం పరిధిలో ఉన్న బీపీ కల్లాలు, వేములవలస పంచాయతీ లకు 22 కొత్త పించన్లు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి కోరాడ వెంకటరావు, మండల కన్వీనర్లు కోన శ్రీనివాసరావు, కోరాడ అప్పలస్వామి నాయుడు, పంచాయతీ కార్యదర్శుల నర్సింగరావు, గంగాథర్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు హుండి లెక్కింపు ద్వారా రూ. 64.66 లక్షల ఆదాయం



చౌడేపల్లి సెప్టెంబర్ 13 ప్రజా పాలన : శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ. 64,66,529లు ఆదాయంగా సమకూరినట్లు ఈవో చంద్రమౌళి తెలిపారు కొండపై బుధవారం ఆలయంలో 58 రోజులకు గాను హుండీ లెక్కింపు నిర్వహించామన్నారు ఈ హుండీ లెక్కింపులో నగదు తో పాటు 35 గ్రాముల బంగారం 594 గ్రాముల వెండి యు ఎస్ ఏ, ఫిలాఫినే, కువైట్ కరెన్సీని భక్తులు అమ్మవారికి కానుకలుగా సమర్పించినట్లు ఆయన వివరించారు అదేవిధంగా రణభేరి గంగమ్మ ఆలయంలోని హుండీ లెక్కింపు ద్వారా రూ. 48,612లు ఆదాయం వచ్చిందన్నారు సాధారణంగా శ్రావణమాసం, అందులోనూ అధిక శ్రావణమాసంలో అమ్మవారికి ఇంతటి ఆదాయం రావడం ఇదే ప్రథమం మదనపల్లి ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ రెడ్డి ఆలయ అధికార అర్చక పోలీసు సప్తగిరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



మచిలీపట్నం సెప్టెంబర్ 13 ప్రజాపాలన :మచిలీపట్నం లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కృష్ణా విశ్వవిద్యాలయ పర్యటన సందర్భంగా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి. రాజబాబు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భముగా ఆయన పలు సూచనలు చేశారు. విశ్వవిద్యాలయ అధికారులు చేసిన ఏర్పాట్లు పై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమని, రిజిస్ట్రార్ డా బ్రంహాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భవిష్యత్తుకు కోహినూరు వజ్రం లాంటి తిరుగులేని గ్యారెంటీ ఇస్తున్న జగన్ సర్కార్: మంత్రి జోగి రమేష్




పెడన సెప్టెంబర్ 13 ప్రజాపాలన :ప్రజల భవిష్యత్తుకు కోహినూరు వజ్రం లాంటి తిరుగులేని గ్యారెంటీని కేవలం మనసున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే ఈ రాష్ట్రానికి ఇవ్వగలదని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తేల్చి చెప్పారు.బుధవారం ఆయన పెడన నియోజవర్గంలో నాలుగు మండలాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలకు నూతన పెన్షన్లు పంపిణీ చేశారు. తొలుత ఆయన కృత్తివెన్ను మండలం గుడిదిబ్బ నాగేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కృత్తివెన్ను మండలంలో నూతనంగా మంజూరైన 197 సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. తర్వాత బంటుమిల్లి మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో బంటుమిల్లి మండలంలో నూతనంగా మంజూరైన 176 సామాజిక పెన్షన్లు ప్రజలకు ఇచ్చారు, తర్వాత పెడన పట్టణం మార్కెట్ యార్డ్ సమావేశ మందిరంలో పెడన మండలంలో నూతనంగా మంజూరైన 150 సామాజిక పెన్షన్లు, పెడన పట్టణం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పెడన పట్టణంలో నూతనంగా మంజూరైన 80 సామాజిక పెన్షన్లను, అనంతరం గూడూరు మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కళ్యాణ మండపంలో గూడూరు మండలంలో నూతనంగా మంజూరైన 259 సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ పలు సభల్లో ప్రజలతో మాట్లాడుతూ, గతంలో పెన్షన్ల కోసం ప్రజలు కళ్ళుకాయలు కాచేలా ఎదురుచూసేవారిని అన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రతి నెలా ఒకటో తేదీ సూర్యోదయానికి ముందే రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల 98 వేల138 మంది వయోవృద్ధులకు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులున్న వారికి ఇంటింటికి పెన్షన్‌లను క్రమం తప్పకుండా అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే మన రాష్ట్రమే ఇంత పెద్ద మొత్తంలో సామాజిక పెన్షన్లు పంపిణీ చేస్తుందన్నారు. కేవలం పెడన నియోజకవర్గం లోనే 33 వేల 284 మందికి, ఒక్క బంటుమిల్లి మండలంలోనే 6,982 మందికి, పెడన మండలంలో 4,626 మందికి ఇంటికే వాలంటీర్లు వెళ్లి పింఛన్లు అందజేస్తున్నారని మంత్రి జోగి రమేష్ అన్నారు. అవ్వా తాతలు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు.. వీళ్లు ఎవ్వరూ ఇంటి గడప దాటకుండానే పింఛన్లు అందుకుంటున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండలం జడ్పిటిసి మైలా రత్నకుమారి, ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి బాలగంగాధర రావు, బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చినబాబు, పెడన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ పెడన నియోజవర్గ పరిశీలకులు తన్నీరు నాగేశ్వరరావు, ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుతరావు, పెడన మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజులపాటి చారుమతి రామానాయుడు, పెడన మున్సిపాలిటీ చైర్ పర్సన్ కటకం నాగకుమారి, వైస్ చైర్మన్లు మహమ్మద్ ఖాజా, బైలపాటి జ్యోతి, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదన రావు, జడ్పిటిసి వేముల సురేష్ రంగ బాబు,వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారమే జగనన్నకు చెబుదాం: కలెక్టర్ పి రాజాబాబు

ఉంగుటూరు సెప్టెంబర్ 13 ప్రజాపాలన : ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారమే జగనన్నకు చెబుదాం కార్యక్రమమని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు."జగనన్నకు చెబుదాం" మండల స్థాయి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ''జగనన్నకు చెబుదాం'' కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజా ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలో తొలిసారిగా ఈరోజు ఉంగుటూరులో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పరిష్కారానికి అధికారులతో కలిసి క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్య తెలుసుకొని తగిన విచారణ నిర్వహించి నిబంధనల మేరకు పరిష్కారం చూపడమే లక్ష్యమన్నారు. పరిపాలనలో నిజమైన మార్పు జగనన్నకు చెబుదాం కార్యక్రమం అని అన్నారు ప్రజలందరికీ మంచి చేకూర్చడమే లక్ష్యమన్నారుఈరోజు ఆన్లైన్లో 38 అర్జీలు మాన్యువల్ గా ఆఫ్లైన్లో 20 వరకు వచ్చాయని తెలిపారు. ఉంగుటూరు మండలంలో ఇప్పటివరకు మొత్తం 19 జగనన్నకు చెబుదాం పెండింగ్ కేసులు ఉన్నాయని అందులో 7 రెవెన్యూ శాఖకు, 4 గృహ నిర్మాణ శాఖకు, 4 పంచాయతీరాజ్ శాఖకు, 2 వ్యవసాయ శాఖకు, రిజిస్ట్రేషన్ స్టాంప్, ఆర్డబ్ల్యూఎస్ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున పెండింగ్ కేసులు ఉన్నాయన్నారు. అలాగే మండలంలో 25 జగనన్నకు చెబుదాం అసంతృప్తి కేసులు ఉన్నాయన్నారుఅందులో 5 సర్వే శాఖకు, 4 ఆర్డబ్ల్యూఎస్ శాఖకు,3 పోలీస్ శాఖకు, విద్యుత్, జలవనరులు, పౌరసరఫరాలు, పంచాయతీరాజ్ శాఖలకు రెండేసి చొప్పున, శాఖ పశుసంవర్ధకం, విద్య, రిజిస్ట్రేషన్ స్టాంప్స్, రహదారులు భవనాలు, రెవెన్యూ శాఖలకు సంబంధించి ఒక్కొక్కటి చొప్పున అసంతృప్తి కేసులు ఉన్నాయన్నారు. జగనన్నకు చెబుదాం పెండింగు కేసులు అన్నీ కూడా వెంటనే విచారించి సరైన సమాధానం పంపాలన్నారు. వర్షపు నీటి సంరక్షణ నిర్మాణానికి పనులు ప్రారంభించిన కలెక్టర్మండల కార్యాలయాల సముదాయంలో ఉపాధి హామీ పథకం కింద 12 అడుగుల విస్తీర్ణంలో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణం పనులు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. జగనన్నకు చెబుదాం''అర్జీలు వేంపాడు గ్రామంలో మహిళ స్వయం




సహాయక సంఘం యేసు కృప గ్రూపు సభ్యులకు మొదటి విడత ఆసరా వచ్చాయి, గాని రెండవ, మూడో విడతల్లో రాలేదని సభ్యురాలు స్వర్ణ అర్జీ సమర్పించారు. గారపాడు గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించుటకు పి ఎం జి జే వై నిధులు మంజూరయ్యాయని, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరుతూ గ్రామస్తులు కొడాలి వీరబాబు అర్జీ సమర్పించారు. మండలంలో జగనన్న కాలనీలలో మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని, ఎలుకపాడు గ్రామంలో గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములు ఆన్లైన్లో నమోదు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో జ్యోతి బసు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి శివ నారాయణ రెడ్డి, గుడివాడ ఆర్డిఓ పద్మావతి, డి ఎల్ డి వో సుబ్బారావు, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు

## స్మశానానికి దారి కల్పించండి




ప్రజా పాలన,( ఎస్ఆర్ పురం- ప్రతినిధి):ఎస్ఆర్ పురం మండలం లోని అంబమహారాజపురం ఆది ఆంధ్ర వాడ గ్రామానికి స్మశానానికి దారి ఏది అని గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం అంబమహారాజపురం ఆది ఆంధ్ర వాడ గ్రామానికి చెందిన ఎస్ ప్రభాకర్ (60) అనారోగ్యంతో మృతి చెందారు. స్మశానానికి పోవడానికి రహదారి లేక గ్రామస్తులు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని నిరసన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ గ్రామాల్లో స్మశానం లేని గ్రామాలను గుర్తించి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. మండల రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న స్పందించిన దాఖలు లేదని అన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి స్మశానానికి దారి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## టిడిపి నాయకుడు వెనిగండ్ల ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్షలు




గుడివాడ : టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అధ్వర్యంలో బుధవారం అయన స్వగృహం వద్ద రిలే నిరహర దీక్షలను నిర్వహించారు ఈ సందర్బంగా రాము మాట్లాడుతూ చంద్రబాబు వెంటనే విడుదల చేయపోతే ప్రజలు ప్రభుత్వంపై తిరగబడతరన్నారు. అక్రమంగా తామ నాయకుడిపై లేని పోని కేసులు పెట్టిన జగన్‌కు ప్రజలు బుద్ధిచెబుతరన్నారు. ఈ దీక్షలో షేక్ ఇబ్రహీం, గడ్డం ప్రకాష్దాసు, బొంబాయి శ్రీను, అసిలేటి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 14, సెప్టెంబరు 2023

# నాజీల సృష్టి: దహావ్ నరకం

జర్మనీ లోని బవేరియా రాష్ట్ర రాజధాని అయిన మ్యూనిక్ నగరం, నాజీ ఉద్యమానికి ఆయువు పట్టు. హిట్లర్, అతని అనుచరులూ ఈ నగరాన్ని కేంద్రంగా చేసుకొని తమ విష రాజకీయాలను జర్మనీ అంతటికీ వ్యాపింపజేశారు. యూదులపై దాడులు, పుస్తకాలను తగులబెట్టడం మొదలైంది ఇక్కడే. మ్యూనిక్ నగరాన్ని నాజీ ఉద్యమానికి 'ఆధ్యాత్మిక' కేంద్రంగా హిట్లర్ అనేక సందర్భాల్లో పేర్కొన్నాడు. నాజీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడానికి ప్రతీ సంవత్సరం మ్యూనిక్ వచ్చేవాడు. 1933లో నాజీలు అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా పూర్తికాకుండానే మ్యూనిక్ సమీపంలోని దహావ్‌లో కాన్సంట్రేషన్ క్యాంపును నిర్మించారు. ఈ క్యాంపుని ప్రారంభిస్తూ, మూడు రాజకీయ గ్రూపులకు చెందిన ప్రమాదకరమైన వ్యక్తులను (కమ్యూనిస్టులు, మార్క్సిస్టులు, సోషలిస్టులు) నిర్బంధించడమే దీని లక్ష్యమని అప్పటి మ్యూనిక్ పోలీస్ చీఫ్, హెన్రిక్ హిమ్లర్ ప్రకటించాడు. ఈ సమూహాలను అదుపు చేయాల్సి ఉంటుందనీ, లేకుంటే వాళ్లంతా ఆందోళనలు చేస్తూ దేశభద్రతకు ముప్పు తెస్తున్నారనీ హిమ్లర్ తన ప్రకటనలో చెప్పుకొచ్చాడు. వారి తరఫున వకాల్తా పుచ్చుకొనే న్యాయవాదులను కూడా ఇక్కడ నిర్బంధిస్తామని హెచ్చరించాడు. జర్మన్ పార్లమెంటు భవనాన్ని తగులబెట్టేందుకు ప్రయత్నించారనే ఆరోపణతో జర్మన్ కమ్యూనిస్టు పార్టీని అప్పటికే నిషేధించారు. ఊహించని ఆ పరిణామం నుండి పార్టీ కోలుకోలేకపోయింది. రహస్య పార్టీగా కొనసాగేందుకు అప్పటికప్పుడు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. నాయకులు, సభ్యులు మొత్తంగా జైళ్ల పాలయ్యారు. పరిమితంగానైనా నాజీలను ప్రతిఘటించేందుకు ప్రయత్నించిన అత్యంత సంఘటిత రాజకీయ సమూహం జర్మన్ కమ్యూనిస్టు పార్టీయే. ఈ క్రమంలో ఆ పార్టీ సభ్యులు, నాయకులు ఎంతో మంది చిత్రహింసలకు గురయ్యారు. తమ ప్రాణాలను త్యాగం చేశారు. ఈ వివరాలు కొంతవరకూ మ్యూనిక్‌లో ఉన్న 'నేషనల్ సోషలిస్ట్ పార్టీ డాక్యుమెంటేషన్ మ్యూజియం'లో చూడవచ్చు. ఇక్కడ ఒక విషయం చెప్పుకోవాలి. తమ పార్టీ పేరులో 'సోషలిస్ట్' అనే మాట ఉండి తీరాలనీ, అది అప్పటికే బలంగా ఉన్న వామపక్ష సానుభూతిపరులను ఆకర్షిస్తుందనీ నాజీ పార్టీని స్థాపించిన రోజుల్లో హిట్లర్ వాదించాడు. అదే మ్యూజియంలో-అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో, జర్మన్ కమ్యూనిస్టు నాయకుడు యూజీన్ లెవిన్ నాయకత్వంలో నడిచిన తిరుగుబాటు, రెండేళ్లపాటు (1918-19) అధికారంలో కొనసాగిన బవేరియన్ సోవియట్ రిపబ్లిక్ నాటి ఘటనలు కూడా ప్రదర్శనలో ఉన్నాయి.

మలి దశలో 'యూదుల సమస్యకు అంతిమ పరిష్కారం' గానూ, శాంతికాముకులైన 'జెహోవా సాక్ష్యులు' వంటి సమూహాలను అణచివెయ్యడానికీ, ఉదారవాద పార్టీల నాయకుల్ని నిర్బంధించడానికీ దహావ్ క్యాంపు ఉపయోగపడింది. ఆ తరువాత 'అనార్యులైన' జిప్సీలను, స్వలింగ సంపర్కులను అక్కడికి తరలించారు. పన్నెండేళ్ల కాలంలో రెండు లక్షల మంది ఈ క్యాంపులో ఉన్నట్లు, వారిలో యాభై వేల మంది మరణించినట్లు ఒక అంచనా. 1933లో ఆవిష్కరింపబడ్డ ఈ దహావ్, యూరప్ అంతటా నాజీలు నిర్మించిన క్యాంప్‌లలో మొదటిది. 1945లో అమెరికన్ సైన్యాలు మ్యూనిక్ నగరాన్ని విముక్తి చేసేంతవరకూ నడిచిన 'మోడల్' క్యాంపు కూడా ఇదే. ఒక ప్రయోగశాలగా, తర్ఫీదు కేంద్రంగా, కాలక్రమేణా ఆక్రమిత యూరప్ అంతటా నిర్మించిన అనేక క్యాంపులకు ఇది మార్గదర్శకంగా ఉపయోగపడింది. 'పారిశ్రామిక స్థాయి'లో బులెట్ వృధా కాకుండా, శవాలను 'పూడ్చిపెట్టే శ్రమ' లేకుండా, కొద్ది నిముషాలలోనే వందలాది ఖైదీల ప్రాణాలు తీయడానికి గ్యాస్ చాంబర్ల వినియోగం, ఆ పక్కనే దహనం చేసే ఏర్పాట్లు, ఇక్కడే రూపుదిద్దుకున్నవి. వైద్య పరిశోధనల పేరుతో ఖైదీలను-ముఖ్యంగా యూదులు, కమ్యూనిస్టులు, పట్టుబడిన సోవియట్ సైనికులను - అత్యంత క్రూరంగా హింసించి చంపడం ఇక్కడే మొదలైంది. ఐదు వేల మంది కోసం నిర్మించిన ఈ క్యాంపులో ముప్పై వేల మందిని కుక్కి, తిండి లేకుండా మాడ్చి, దుర్భరమైన శారీరక శ్రమ చేయించేవారు. అక్కడ జరిగిన అమానవీయ ఘోరాలన్నింటినీ ఉటంకించడం అసాధ్యం. ఈనాటి సమైక్య జర్మన్ సమాజం, నాజీ దుర్దినాలను ఏవిధంగా గుర్తుచేసుకుంటున్నది? నిజానికి యుద్ధానంతరం, ఆ రోజుల్ని మర్చిపోవడానికీ, వాటి ప్రస్తావన రాకుండా దాటవెయ్యడానికీ అత్యధిక శాతం జర్మన్ పౌరులు ప్రయత్నించారు. 'మనం ఓడిపోయాం' అనే భావన వారిని వెంటాడింది. పన్నెండేళ్ల హిట్లర్ పాలనలో సైన్యంతో సహా మొత్తం యంత్రాంగం, నాజీల చేతిలో ఉండింది. నాజీ పార్టీ ఎక్కించిన విషం, దేశమంతటా వ్యాపించింది. నాజీ దుష్కృత్యాల వివరాలు యుద్ధం ముగిసిన తరువాతనే బయట పడ్డాయి. ప్రపంచం యావత్తూ దిగ్భ్రాంతి చెందింది. అప్పటి తరానికి చెందిన జర్మన్లు చాలా కాలం పాటు 'మాకేమీ తెలీదు. నాకు సంబంధం లేదు' అంటూ నైతిక బాధ్యత నుండి తప్పుకొనే ప్రయత్నం చేశారు. 1960-70ల నాటి తిరుగుబాటు దశకంలో యువతరం, 'మీరేం చూశారు? మీరేం చేశారు?' అని తమ ముందు తరాన్ని నిలదీయడం ఆరంభించింది. తమ దేశస్థుల అకృత్యాల పట్ల నేరభావంతో జర్మనీ కుంగిపోయింది. యుద్ధం ముగిసిపోయి 60-70 ఏళ్లు పూర్తయ్యాక, 'మనం ఓడిపోలేదు, నియంతలను ఓడించాం' అనే ఎరుక కలిగింది. చరిత్ర పునరావృతం కాకుండా చూసుకోవాలనే సంకల్పం ఏర్పడింది. ముఖ్యంగా నియో-నాజీ శక్తులను ఒక కంట కనిపెడుతూ ఉండాలనే స్పృహ కలిగింది. నాజీల దుర్మార్గాలు నేడు జర్మన్ స్కూలు, కాలేజీల సిలబస్‌లలో భాగం అయ్యాయి. విద్యార్థులు, తమ ఉపాధ్యాయులతోబాటు కాన్సంట్రేషన్ క్యాంపులను సందర్శిస్తున్నారు. చరిత్ర నేర్పిన పాఠాలను శ్రద్ధగా నేర్చుకుంటున్నారు. బలమైన పార్లమెంటరీ వ్యవస్థను కలిగి ఉన్న ఒక దేశం తప్పుదోవ పడితే, ప్రజాస్వామిక సంస్థలన్నీ ధ్వంసం అవుతాయి. తిరిగి సరైన మార్గాన్ని చేరుకోవడానికి సామాన్య ప్రజలు చాలా పెద్ద మూల్యం చెల్లించాల్సి ఉంటుందని జర్మనీ అనుభవం తెలియజేస్తున్నది. అందుకే, రెండే రెండు పదాలలో ఇమిడిన సందేశం ('నెవర్ ఎగైన్') దహావ్‌లో లిఖింపబడింది.

# పీడిత ప్రజలపక్షం రాధేయ కవిత్వం..




సహితస్య భావం సాహిత్యం" అన్నట్లు సర్వ జన హితాన్ని అభిలషిస్తూ రాసేదే సాహిత్యం. సర్వేజనా సుఖినోభవంతు అన్నట్లు సకల జనుల క్షేమాన్ని కాంక్షిస్తూ కవిత్వం రాసిన అరుదైన మాతృకవి రాధేయ. నల్లగొండలోని బిటిఎస్ ప్రాంతంలో నివసించే అతి నిరాడంబరుడైన గొప్ప కవి రాధేయ. దాదాపు ఇరవైకి పైగా పద్య, వచన కావ్యాలు ప్రకటించినా పటాటోపాలకు పోని వినమ్రుడైన కవి. అనారోగ్య రిత్యా మంచానికే పరిమితమైనా కడదాకా సాహితీ సేద్యం చేసిన నిత్య కృషీవలుడు. రాధేయకు అమ్మ అన్నా, అంబేద్కర్ అన్నా వల్లమాలిన గౌరవం. అందుకే ఆయన కవిత్వంలో అగ్రభాగం ఆదిశగానే కొనసాగింది.

1943 అక్టోబరు 25 న నల్లగొండ సమీపం లోని నర్సింగ్ భట్లలో జన్మించిన రాధేయ అసలు పేరు రాచమల్ల దేవయ్య. లచ్చుమ్మ లచ్చయ్య తల్లిదండ్రులు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లు చిన్ననాడే తన అన్న రాచమళ్ల సామేలు శిశ్యరికంలో చదువులో చక్కని ప్రతిభ కనబరిచారు. వృత్తి రిత్యా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకుల కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా ఉద్యోగం. ప్రవృత్తి రిత్యా సాహితీసేద్యం. పాఠశాల స్థాయిలోనే

"పూరి గుడిసెలో పుట్టినవాడా!
ఊరికి వెలుపల ఉండేవాడా!
చదువుకుంటే సౌఖ్యమురో రన్నో చిన్నన్న
మన అంబేద్కరుడే సాక్ష్యమురో రన్నో పెద్దన్నా!"

అంటూ రాసిన తొలిగీతమే ఎంతో ప్రసిద్ధి పొందింది. పాఠశాల దశలోనే 1962 లో చైనాతో యుద్ధం జరిగే రోజులలో " ఓరి మదాంధ చైనియుడ" అంటూ ఉత్పల మాలను రాసారు. 1979లో దేవరకొండలో తొలి గ్రంథం ఉదయరాగం ఆవిష్కరించారు. రామాయణ నేపథ్యంలో సులోచన పద్యకావ్యం, నగ్న సత్యాలు మినీకవితలు, మృత్యుమూర్తి పద్యకావ్యం, వచన, గేయ , పద్య కవితల సంపుటి అంబేద్కర ప్రబుద్ధ గీత, ఉర్దూ కవితల అనువాదం కవితా మకరందం, భారత రత్న అంబేద్కర శతకం, అంబేద్కర్ మహాబౌద్ధయానం, పద్య మణిమాల తదితర గ్రంథాలను ప్రచురించారు.

పరువాల హరివిల్లు, స్పందన వాణి, స్నేహ ప్రపంచం, భగవద్గీత పద్యానువాదం, సాయిబాబా సంస్తుతి, జీవన రేఖలు పద్య కథాత్మక ఆత్మ కథ అముద్రిత గ్రంథాలు. రాధేయ కవిత్వంలో ఆర్తి , ఆవేశం, ఆలోచన జీవలక్షణాలై ప్రవహిస్తాయి. చైతన్యశీలత అంతర్నిగూఢంగా ప్రవహిస్తుంది.

"స్త్రీలు యీ సమాజానికి మూల నిధులు
వారు చదువుచు చైతన్య భాసితులయి
సమత సాధించ వలెనంచు చాటినావు
భాను సమభాస అంబేద్కరా నమామి"

అంటూ మహిళల చదువు ఆవశ్యకతను చాటి చెప్పారు.

అంబేద్కర్ మహా బౌద్ధ యానం అనే సచిత్ర గేయ కవితా కావ్యంలో సిద్ధార్థుడి జీవన యానం, బుద్ధుని ప్రబోధాలు, బౌద్ధ గీతాలు పేరిట బౌద్ధం ఒక మానవీయ ధర్మం అని అందుకే అంబేద్కర్ ఆచరణ ఆ దిశగా సాగిందని తన గేయాల ద్వారా తెలియపరిచారు. సమాజంలో నైతిక విలువలను పాదుగొల్పడానికి అశాంతిని అంతం చేయడానికి ప్రశాంతమైన ప్రేమపూరితమైన జీవితం గడపడానికి బుద్ధుని బోధనలు ఉపయుక్తమని ఈ కావ్యం ద్వారా చాటిచెప్పారు. పాఠశాల స్థాయి పిల్లలకు సైతం బుద్ధుని జీవితాన్ని అలవోకగా అర్థం చేయించాలంటే ఈ గేయ కావ్యం చదివించాల్సిందే.

పద్య మణిమాల అనే ఖండకావ్య సంపుటిలో అనేక సామాజిక ఇతివృత్తాలు పాఠకులను ఆలోచింపజేస్తాయి. రాధేయ పద్య ధార పాఠకులను రసగంగా ఝరిలో ఓలలాడిస్తుంది. పద్యం అంటే ఈ కవి కి ప్రాణం. పద్యం ఔన్నత్యాన్ని ఎంత హృద్యంగా చెప్పాడో చూడండి.

పద్య కవిత్వమే కవికి భాషకు ప్రాణము
ఎంచి చూడ ఈ
పద్య కవిత్వమందు పదబంధములుండును
శయ్య శైలియున్
విద్యల పోకడల్గలిగి విస్తృత రీతి
చెలంగుచుండు నీ
పద్య కవిత్వ చక్రమున పాండితి నిల్చును
సుస్థిరంబుగన్

తెలుగు సంస్కృతి పట్ల సంప్రదాయాల పట్ల ఈ కవికి ఎనలేని గౌరవం. సంక్రాంతి పండుగ వైభవాన్ని వీరి కవిత కళ్ళ ముందు నిలుపుతుంది

" బంతి విరబూసి మరియు చేమంతి
మెరియ
నటిత గంగెద్ల పద ఘట్టనల పునీత
గొబ్బిరథమెక్కి ముగ్గుల్లొ గుంభనముగ
కదిలే నలవోలె లీల సంక్రాంతి హేళ "

మధుమేహ రోగులకు చికిత్స చిట్కాలను కూడా తన పద్య కవిత్వం ద్వారా అందించారు రాధేయ. 1984లో ఇందిరాగాంధీ మరణించినప్పుడు రాసిన స్మృతి కవిత వారి దేశభక్తిని చాటుతుంది. ఈ కావ్యం లోనే శ్రీ శ్రీ, కాంచనపల్లి చిన్న వెంకట రామారావు మొదలగు వారి స్మృతి కవితలు కనిపిస్తాయి. వ్యవసాయ శాఖలో పని చేశారు కనుక నేలలు రకాలు, వాడవలసిన ఎరువులు ఇత్యాది రైతు సంబంధిత విజ్ఞానాన్ని సైతం పద్యాలలో ఒదిగించారు. సరస్వతీ స్తుతి గురు స్తుతి వంటి పద్య ఖండికలు ఆహ్లాదాన్ని కూర్చుతాయి. కొన్ని సంస్కృత శ్లోకాలకు సైతం తెలుగు పద్యాలను రాశారు. వినర రాచమళ్ళ వేది మాట అనే మకుటంతో రాసిన మాతృమూర్తి శతకం తెలుగు సాహిత్యంలో తల్లి గొప్పదనాన్ని చాటే శతకాలలో మకుటాయమానమైనది. ఇది ఏకవస్తుకం. పాఠకులను ఏక బిగిన చదివించగలిగిన సద్గ్రంథం.

దైవ గుణము మాత దరిచేరి శోభించు
కరుణ యామె చెంత కాంతులీను
అమ్మ నోటి పలుకు లామ్రఫలములౌను
వినర రాచమళ్ళ వేది మాట

ఈ పద్యం రాధేయకు తల్లి పట్ల గల అపారమైన గౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుంది.

మాతృ కవి, ప్రజాకవి, అంబేద్కర విప్లవ సాహిత్య రత్న మొదలగు బిరుదాంకితులైన రాధేయ నున్న విజయవాడ సాహిత్య సంస్థ వారి శ్రీ శ్రీ సాహిత్య పురస్కారం, చౌటుప్పల అక్షర కళాభారతి విశిష్ట పురస్కారం అందుకున్నారు. తన తల్లి రాచమల్ల లచ్చుమ్మ స్మారకార్థం 2004 నుండి రాచమల్ల లచ్చుమ్మ మాతృ పురస్కారం అందజేస్తున్నారు. తెలుగు సాహిత్యంలో లబ్ధ ప్రతిష్టులైన అనేకమంది కవులు ఈ పురస్కారం అందుకున్నారు. డా.ఎం.పురుషోత్తమాచార్య, ఆచార్య ననుమాస స్వామి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, సుద్దాల అశోక్ తేజ, గోరెటి వెంకన్న, డా. కూరెళ్ల విఠలాచార్య, ఆచార్య యస్వీ సత్యనారాయణ, సవేర వారిలో కొందరు. అమ్మపై అభిమానంతో ఇంత గొప్ప పురస్కారమందించిన రాధేయ ధన్యులు. ఈ సంప్రదాయాన్ని వీరి అనంతరం వీరి కుటుంబ సభ్యులు కొనసాగిస్తుండడం ముదావహం. సుకవి జీవించు ప్రజల నాలుకల యందు అన్నట్లు తెలుగు సాహిత్యం ఉన్నంతకాలం రాధేయ తెలుగు పాఠకుల హృదయాల్లో నిలిచే ఉంటారు.

- సాగర్ల సత్తయ్య
79891174315

# నాజీల చేతిలో బలైన నూరున్నిసా



దహావ్‌ను సందర్శించిన భారతీయులు ఎవరికైనా, ఇదే క్యాంప్‌లో నాజీలచే హత్యగావించబడిన, భారతీయ సంతతికి చెందిన వీరవనిత నూర్ ఇనాయత్ ఖాన్ (1914-1944)ని గుర్తు చేసుకోకుండా, ఆమెకు నివాళి అర్పించకుండా తిరిగి రావడం సరికాదు. నూరున్నిసా (పూర్తి పేరు) నేపథ్యం అసాధారణమైనది. ఆమె టిప్పుసుల్తాన్ వంశీకురాలు. ఆమె తండ్రి ఇనాయత్ ఖాన్ ప్రముఖ సూఫీ గురువు, సంగీతకారుడు. గుజరాత్ లోని బరోడాలో శాస్త్రీయ సంగీత కళాకారుల కుటుంబంలో జన్మించాడు. ఆమె తల్లి, ఇస్లాం మతాన్ని స్వీకరించిన అమెరికన్ మహిళ. తల్లిదండ్రులు రష్యాలో ఉన్నప్పుడు, నూర్ మాస్కోలో పుట్టింది. మొదటి ప్రపంచ యుద్ధపు సూచనలు పొడచూపగానే వారి కుటుంబం, ఇంగ్లాండుకి వలస వెళ్లింది. నూర్ విద్యాభ్యాసం అక్కడే మొదలైంది. మరి కొద్ది కాలంలోనే వారు పారిస్ శివార్లలో స్థిరపడ్డారు. నూర్ సోర్బోన్‌లో సైకాలజీ అభ్యసించింది. సంగీతం నేర్చుకుంది. ఆమె ఇంగ్లీషు, ఫ్రెంచి ధారాళంగా మాట్లాడగలిగేది. గాంధీజీ అహింసావాదం ఆమెను ఆకర్షించింది. ఆమె రచయిత్రి కావాలని అనుకున్నది. పిల్లల కోసం జాతక కథలను తిరగరాసి ప్రచురించింది. నాజీల ప్రాబల్యం పెరుగుతున్నప్పుడు, ఆమె తన సన్నిహితులతో 'మనం ఏదో ఒకటి చెయ్యాలి' అనేది. ఆ దశలోనే ఆమె జీవితం ఊహించని మలుపు తిరిగింది.

1940లో జర్మన్లు ఫ్రాన్సును ఆక్రమిస్తున్నప్పుడు నూర్ కుటుంబం ఇంగ్లాండు వెళ్లిపోయింది. ఆమెకున్న ఉభయ భాషా ప్రావీణ్యత బ్రిటిష్ సైనికాధికారుల దృష్టికి వచ్చింది. గూఢచారిగా ఆమె రాణిస్తుందని వారు భావించారు. స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్‌లో ఆమెకు తర్ఫీదు ఇచ్చారు. వైర్‌లెస్ టెలిగ్రఫీలో ఆమె ప్రతిభ వెల్లడైంది. మరి కొందరితో బాటు ఆమెను విమానం ద్వారా 1943 జూన్‌లో నాజీ ఆక్రమిత ఫ్రాన్సులో దించారు. నాజీలను ప్రతిఘటిస్తున్న గెరిల్లాలకు సహాయపడడం, తద్వారా జర్మన్ సైన్యాలను నిర్వీర్యం చెయ్యడం వారి లక్ష్యం.

లండన్ లోని ప్రధాన కార్యాలయంతో వైర్‌లెస్ ద్వారా సంబంధాలను కలిగి ఉండడం నూర్ బాధ్యత. ఆమె తన విధులను సక్రమంగా నిర్వహించింది. 1943 అక్టోబర్‌లో నూర్ పట్టుబడింది. కస్టడీలో ఆమెను తీవ్రమైన చిత్రహింసలకు గురిచేశారు. తప్పించుకోవడానికి మూడుసార్లు ప్రయత్నించి, దొరికిపోయింది. ఆమెపై 'అత్యంత ప్రమాదకరమైన ఖైదీ'గా ముద్ర వేశారు. సంకెళ్లు వేసి ఒంటరిగా ఉంచారు. దహావ్ క్యాంపుకి తరలించారు. మరో ఆరు నెలల్లో యుద్ధం ముగుస్తుందనగా, 1944 సెప్టెంబర్ 13న నూర్‌తోబాటు మరో ముగ్గురు మహిళా గూఢచారులను పిస్తోలుతో కాల్చి చంపారు. 1949లో బ్రిటిష్ ప్రభుత్వం ఆమెకు జార్జ్ క్రాస్‌ని ప్రకటించింది.

## రోగులను పరీక్షిస్తున్న మండల వైద్య అధికారిని డాక్టర్ పల్లవి ఇంటి వద్దకే మెరుగైన ప్రభుత్వం వైద్యం



ప్రజా పాలన,(ఎస్ఆర్ పురం- ప్రతినిధి):ఎస్ ఆర్ పురం మండలం పద్మాపురం సచివాలయ పరిధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారిని డాక్టర్ పల్లవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం ప్రజలకు ఇంటి వద్దకే ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అనంతరం వైద్య పరీక్షలకు వచ్చిన రోగులు రోగులు గర్భిణులకు పాలు, కోడిగుడ్లు ,చిక్కి ,రాగి, గోధుమ, ఎండు ఖర్జూరం తదితర పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పోస్ట్ ఆహారం వ్యాధి నియోజకవర్గ శక్తితో పాటు పుట్టే బిడ్డలకు ఆరోగ్యంగా ఉంటుందని రోగుల బారిన పడిన వారు త్వరగా కోలుకుంటారని తెలిపారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులు పట్ల ప్రమాదంగా ఉండాలని అన్నారు.రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నర్స్ కవిత ఆశా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాకాల మండల ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు





తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 13 (ప్రజాపాలన న్యూస్): పాకాల మండల ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలను ప్రభుత్వ పాఠశాల పాకాల నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడైనటువంటి రమేష్ బాబు సార్ గారు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మండల విద్యాశాఖ అధికారి అయినటువంటి శ్రీ బాబ్జి సార్ గారు క్రీడాకారుల ఉద్దేశించి ప్రసంగించడం జరిగింది క్రీడాకారులందరూ మంచి స్పోర్టింగ్ స్పిరిట్ తో ఆడాలని కోరారు అదేవిధంగా స్వామి వివేకానంద చెప్పినటువంటి భారతదేశానికి కావలసింది క్రీడా మైదానాలు అని చెప్పి క్రీడల యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది మరొక ఎంఈఓ సార్ అయినటువంటి లింగయ్య సార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా చక్కగా క్రీడల్లో రాణించి అత్యున్నత స్థాయికి ఎదగాలని చెప్పారు పాకాల మండల లైన్స్ క్లబ్ డిస్టిక్ చైర్ పర్సన్ రామయ్య సార్ మాట్లాడుతూ క్రీడాకారులందరూ మంచి క్రమశిక్షణ కలిగి మంచిగా క్రీడల్లో రాణించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల పీడీలు మరియు పీఈటీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం




భీమిలి ప్రజపాలన సెప్టెంబర్ 13: విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆనందపురం లో మెడికల్ ఆఫీసర్ ఎం గంగు నాయుడు గారు మరియు ఎంపిడిఓ లోవరాజు ఆధ్వర్యం లో జగన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రామ్ కోసం ట్రైనింగ్ నిర్వహించారు మెడికల్ ఆఫసర్ మాట్లాడుతూ ఎన్మ్లు మిడ్డీ లెవెల్ హెల్త్ ప్రొడైడర్ ఆశ వర్కర్స ఇంటి ఇంటి కి వెళ్లి ఆరోగ్య సర్వే మరియు అవసరం అయిన పరీక్షలు క్యాంప్ కి 15 రోజులు ముందు నుంచి చెయ్యాలి అని చెప్పారు ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ వాలంటీర్స్ అందరూ వల్ల క్లస్టర్ లో సర్వే డేట్స్ మరియు క్యాంప్ డేట్స్ ముందుగ తెలియజేస్తారు అని చెప్పారు మరియు ఆరోగ్య శ్రీ అప్ ప్రతి ఒక్క స్మార్ట్ ఫోన్ లో డౌన్లోడ్ చేయించి రిజిస్టర్ ఐయ్యే ల చూడాలి అని చెప్పారు ఈ కార్యక్రమం లో సామాజిక ఆరోగ్య అధికారి పి సాంబమూర్తి, హెల్త్ సూపర్వైజర్ డి పార్వతమ్మ అంగనవడి సూపరవైజర్ రత్నం పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షపై రివ్యూ



ఆగిరిపల్లి, సెప్టెంబర్ 13, ప్రజాపాలన ప్రతినిధి: ఆగిరిపల్లి గ్రామంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అధికారులతో బుధవారం రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎండిఓ పి శంకరరావు మాట్లాడుతూ మండలంలో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 16 ఎల్ ఎస్ సెంటర్లు ఉన్నాయని వాటి ద్వారా వచ్చే నెల నాలుగవ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం అధికారులు నిర్విఘ్నంగా కొనసాగించాలన్నారు. విధి నిర్వహణలో, కార్యక్రమం అమలు తీరులో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలని సూచించారు.

# నేను చెప్పిందే వేదం.. నా మాటే శాసనం...?!



**మండల విద్యాశాఖ అధికారిణి ఏకపక్ష ధోరణి**

**మహిళా హెచ్.ఎం.లే ప్రధానంగా టార్గెట్ అన్న రీతిలో వ్యవహార శైలి**

**రోజు రోజుకు పెరుగుతున్న ఆరోపణలు**

**విద్యాశాఖ అధికారిణి ముందు వినయంగా ఉండాల్సిందే.**

**వినయంగా లేని వారికి విశ్వరూపమే**

**మద్దతుగా సీనియర్ మండల విద్యాశాఖాధికారి వైఖరి**

**ప్రిన్సిపల్ సెక్రెటరీ వరకు వెళ్లిన ఫిర్యాదులు**

**అయినా మారని విద్యాశాఖ అధికారుల తీరు**

బాపట్ల (ప్రజాపాలన ప్రతినిధి): నేను చెప్పింది వేదం.., నా మాటే శాసనం....!, అన్న రీతిలో, ఏకపక్ష ధోరణిలో బాపట్ల జిల్లా చీరాల మండల విద్యాశాఖ అధికారిణి వ్యవహార శైలి ఉందని, తద్వారా తమకు చాలా ఇబ్బందిగా ఉందంటూ, చీరాల మండల పరిధిలో ని, కొందరు మహిళా హెచ్ఎం లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ మండల విద్యాశాఖ అధికారి ఉన్నా, తనకేమీ తెలియనట్లు పట్టించుకోకపోవడం, మండల విద్యాశాఖ అధికారిణికి మద్దతుగా, ఆయన వైఖరి ఉందంటూ, ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఏకంగా ఓ ఉన్నత పాఠశాల మహిళా హెచ్.ఎం. అయితే, ఉన్నతాధికారులకు, ప్రిన్సిపల్ సెక్రెటరీ వరకు వెళ్లి, తన ఆవేదనను, ఫిర్యాదు రూపంలో అందజేశారు. కానీ ఉన్నతాధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.

**విద్యాశాఖ అధికారిణి ముందు వినయంగా ఉండాల్సిందే..!**

చీరాల మండల విద్యాశాఖ అధికారిణి తనిఖీలకు వచ్చినా, లేదా పాఠశాలల సందర్శనకు వచ్చినా, ఎంతో వినయ, విధేయతలతో ఆమెని స్వాగతించారా.,సరే !, లేదా?, ఏమాత్రం విద్యాశాఖ అధికారిణికి కోపం వచ్చిందో, ఇక అంతే సంగతు లు. వినయం ప్రదర్శించని హెచ్.ఎం. ల పై ఫిర్యాదుల సంఖ్య పెరిగిపోతుందని హెచ్.ఎం లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సందర్శించినా విజిటర్స్ రిజిస్టర్ లో సంతకాలు పెట్టరు**

పాఠశాల తనిఖీల నిమిత్తం, ఏదైనా పాఠశాలను సందర్శించినా, కనీసం విజిటర్స్ రిజిస్టర్ లో చీరాల మండల విద్యాశాఖ అధికారిణి, స్కూల్ ని విజిట్ చేసినట్లుగా, కనీసం సంతకాలు పెట్టడం లేదన్న ఆరోపణలు ఎక్కువ అవుతున్నాయి.

**నచ్చని హెచ్.ఎం.లపై స్వయంగా ఫిర్యాదు**

విద్యాశాఖ అధికారిణి ముందు వినయంగా లేకుండా, ఆమెకు నచ్చని పక్షంలో, ఆటోమేటిక్ గా ఆ హెచ్ఎంలపై, ఏదో ఒక రూపంలో వేధింపులు, మొదలవుతాయన్న ఆరోపణలు సైతం ఉన్నాయి. పాఠశాల పరిస్థితుల కు ఇమడలేక,ఎవరైనా తాత్కాలిక ఉపశమనం కోసం, డిప్యూటేషన్ కోరుకున్నా, ఇవ్వనే ఇవ్వరని, వాస్తవానికి అధికారం సీనియర్ మండల విద్యాశాఖ అధికారికి ఉన్నా, విద్యాశాఖ అధికారిణి మాటే చెల్లుబాటు అవ్వటం గమనార్హం. కాదు., కూడదు.., అని ఎవరైనా హెచ్ ఎంలు ప్రయత్నిస్తే, అంతకన్నా ఇబ్బందికరమైన పాఠశాలకు కేటాయించి, చుక్కలు చూపించడంలో చీరాలమండల విద్యా శాఖాధికారిణి దిట్ట అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**మహిళా హెచ్ఎం.లే టార్గెట్ అన్న రీతిలో వ్యవహార శైలి**

అదేంటో కానీ మహిళా విద్యా శాఖ అధికారి అయి ఉండి, అధికంగా మహిళా హెచ్ఎం. లు ఉన్న పాఠశాలల్లోనే, ఈ ఫిర్యాదులు రావడం ప్రత్యేకంగా గమనించాల్సిన అంశం. మాట వినని హెచ్ఎం ల పై, ప్రత్యేక శ్రద్ధ చూపి మరీ, ఆ హెచ్ ఎం లపై, ఉన్నతాధికా రులకు ఫిర్యాదులు చేయడం, విద్యాశాఖాధికారిణి కి వెన్నతో పెట్టిన విద్య, అన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా బయటి వారిని స్కూల్ పేరెంట్స్ లాగా మార్చి, ఆ హెచ్.ఎం.లపై పిల్లల పేరెంట్స్ ఫిర్యాదులు ఇచ్చారని కూడా మార్చగల నేర్పరి అన్న ఆరోపణలు సైతం ఉన్నాయి.

**సీనియర్ అధికారి ఉన్నా పట్టించుకోరన్న విమర్శ**

చీరాల మండలానికి సీనియర్ విద్యాశాఖాధికారి ఉండి కూడా, మండల విద్యాశాఖ అధికారిణి వైఖరిని ఖండించకపోగా, తెలిసీ తెలియనట్లుగా వ్యవహరిస్తూ, పరోక్షంగా మద్దతుగా నిలుస్తున్నారన్న ఆరోపణలు అధికమవుతున్నాయి. మండల విద్యా శాఖ అధికారిణి హవానే నడుస్తుందని, ఆమె మాటే చెల్లుబాటు అవుతుం దని, చాలా ఇబ్బందులు పడు తున్నామని, కొందరు మహిళా హెచ్.ఎం.లు ఆవేదన వ్యక్తం చేస్తూ, వాపోతున్నారు.

**నాగులువ్వలపాడు లోను ఆరోపణల వెల్లువే**

గతంలో నాగులువ్వలపాడు మండలంలో ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారిణిగా పని చేసినప్పుడు కూడా,ఇదే మండ ల విద్యాశాఖ అధికారిణి పై, ఇదే తరహాలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఉన్నతాధికా రులకు పలువురు ఫిర్యాదు చేయడంతో, తిరిగి ఆమె కనపర్తి హెచ్ఎం గానే కొనసాగాల్సి వచ్చింది. అయినా ఆమె తీరు మారలేదన్న విమర్శలు ఉన్నాయి. ఆ తర్వాత హెచ్ఎం గా బదిలీ పై, కడవకుదురు రావడం, అతి స్వల్ప కాలంలోనే ఎంఈఓ - 2 గా పదోన్నతి పొంది, చీరాల రావడంతో, తిరిగి ఆమె హవా కొనసాగిస్తుందన్న ఆరోపణలున్నాయి.

**ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిందే**

విద్యాశాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి, చీరాల మండ లంలో నెలకొన్న పరిస్థితిని, చక్కదిద్దాల్సిన అవసరం ఉంది. చీరాల మండల విద్యాశాఖ అధికారిణి ఆధిపత్యధోరణి, మానసిక క్షోభ అనుభవిస్తున్న హెచ్ఎంలు, వీరికి మధ్య నలిగిపోతున్న విద్యార్థుల భవిష్యత్తు, వెరసి చీరాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, విద్యా వ్యవస్థ సక్రమంగా నడవాలంటే ఇటువంటి ఆధిపత్య ధోరణికి ముగింపు పలకాల్సిందే. లేని పక్షంలో, మానసిక ఆందోళనకు గురవుతున్న హెచ్ఎంలు, విద్యార్థులకు సక్రమంగా బోధిస్తున్నారో, లేదో పర్యవేక్షించటం పై దృష్టి పెట్టలేక, హెచ్ఎంలు సరిగా పట్టించుకోలేనప్పుడు, ఉపాధ్యాయులు సరిగా శ్రద్ధ చూపలేక, విద్యా బోధన కుంటుపడే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి, చీరాల మండలంలో నెలకొన్న పరిస్థితిని చక్కదిద్దుతారని ఆశిద్దాం.

## రాజ్యాంగాన్ని అవమానించిన వారికి కోర్టు తీర్పు కనువిప్పు కావాలి

### డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):రాజ్యాంగాన్ని అవమానించిన వారికి కోర్టు తీర్పు కనువిప్పు కావాలని డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు అన్నారు.ఢిల్లీలో రాజ్యాంగ ప్రతులను కాల్చిన వారికి అదే రాజ్యాంగం విధించిన శిక్ష పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అని,రాజ్యాంగం చిరకాలం జీవించాలన్న తలంపు తో నిన్నటి రోజు సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు రాజ్యాంగ వ్యతిరేక శక్తులకు కనువిప్పు కలిగేలా చేసిందని,న్యాయస్థానం, న్యాయ మూర్తులకు డి ఎచ్ పీ ఎస్ తరపున ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో రాజ్యాంగాన్ని తగలబెట్టిన వ్యక్తి దీపక్ గౌడ్‌ను దేశద్రోహిగా కోర్టు ప్రకటించి భారత పౌరసత్వాన్ని రద్దు చేయడం విశేషం. టెర్రరిస్టుల కంటే తొమ్మిది రెట్లు తీవ్రమైన నేరమని కోర్టు పేర్కొంది.ఈ తీర్పు తో అలాంటి చర్యని ఏ భారతీయుడైనా చేసే ముందు, చేయించే ముందు వెయ్యిసార్లు ఆలోచిస్తాడన్నారు. రాజ్యాంగాన్ని వ్యతిరేకించే దుర్మార్గులందరికీ ఈ తీర్పు గుణపాఠం కావాలన్నారు. న్యాయస్థానం, న్యాయమూర్తులకు బహుజనులందరి తరపున ధన్యవాదాలు తెలిపారు.

## చంద్రబాబును పవన్ కలవడం ఒక సింపతీ డ్రామా..

అమరావతి: గురువారం రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును.. పవన్ కల్యాణ్ కలుస్తారన్న వార్తలపై కీలక కామెంట్స్ చేశారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి. చంద్రబాబును పవన్ కలవడం ఒక డ్రామా అంటూ విమర్శించారు సజ్జల రామకృష్ణా రెడ్డి. రాజకీయ ఎత్తుగడలో భాగంగానే సింపతీ డ్రామాలు చేస్తున్నారని సెటైర్లు వేశారు సజ్జల. స్కిల్ డెవలప్‌మెంట్ అవినీతి కేసులో చంద్రబాబు అరెస్టై జైల్‌లో ఉండడమే తప్పన్నట్లు తెలుగు దేశం పార్టీ నేతలు మాట్లాడుతున్నారని.. వాళ్ల దబాయింపులకు తాము సమాధానం ఇవ్వాల్సి వస్తోందన్నారు సజ్జల రామకృష్ణారెడ్డి.స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు బలమైన అదారాలు ఉన్నాయని కోర్టు జుడిషియల్ రీమండ్ కు పంపింది. వ్యవస్థలను మ్యానేజ్ చేయడంలో చంద్రబాబు దిట్టా. తన అరెస్టు తరువాత ప్రపంచం అంతా తలకిందులు అయినట్లు స్టేట్మెంట్స్ ఇప్పిస్తున్నారు. చంద్రబాబు అరెస్టుకు చేస్తున్న హడావుడిలో ఏమయిన సంబంధం ఉందా అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. కుట్రలతో కూడిన యజ్ఞంలాగా ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డారు.నేరానికి పాల్పడ్డారని అరెస్టు చేస్తే మానవ హక్కులకు భంగం కలిగించారు అనడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర దర్యాప్తు సంస్థలే స్కిల్ డెవలప్మెంట్లో అక్రమాలు జరిగాయని చెప్పింది. సిఐడి అన్ని ఆధారాలతో సహా చంద్రబాబును అరెస్ట్ చేసింది. షెల్ కంపెనీల ద్వారా నిధులు కొల్లగొట్టారు. గోబెల్స్ ప్రచారం చేస్తే చేసిన తప్పులు ఒప్పు అయిపోతుందనే భావనలో టిడిపి నేతలు ఉన్నారు.సైమన్స్ కంపెనీ మాకు ఎటువంటి సంబంధం లేదని చెప్తున్నా మళ్ళీ భుకాయిస్తున్నారు. సైమన్స్ కంపెనీ మా పేరు వాడుకొని కుట్రలకు పాల్పడ్డారని లేఖ రాసింది. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుంచి మళ్లించిన నిధులు ఎక్కడికి వెళ్లాయి. ఇంత స్పష్టంగా చేసిన నేరం కనిపిస్తున్నా దబాయిస్తున్నారు. చేసిన నేరాలకు సంబంధించి వివరణ ఇవ్వండి అంటే దేశం వదిలి పారిపోయారు.దేశంలో ఉన్న అన్ని చట్టాలకు అతీతుడా తప్పు చేస్తే శిక్ష పడకుడదా. జైల్లో చంద్రబాబుకు అన్ని వసతులు కల్పించింది. అన్ని అనుభవిస్తూ ఇంట్లో ఉంటే ఇంకా హౌజ్ అరెస్టు అని అనడం ఎందుకన్నారు.

## ఏపీ వైద్య విద్యా రంగంలో నవశకం..

(మొదటిపేజీ తరువాయి)

.ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసిన మూడు కళాశాలల్లో విశాలమైన తరగతి గదులు, అత్యాధునిక ప్రయోగశాలలు, లైబ్రరీలు, ఆడిటోరియంలు, వైద్య విద్యార్థిని విద్యార్థులు , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి వసతి సౌకర్యాలని ఎం ఈ ఐ ఎల్ నిర్మించింది.

**అత్యాధునిక టెక్నాలజీతో**

రాజమండ్రి మెడికల్ కాలేజీని 3.37 ఎకరాలలో లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో ఎంఈఐఎల్ నిర్మించింది. ఇందులో వైద్య కళాశాల, విద్యార్థులు, సిబ్బందికి వసతి, నర్సింగ్ కళాశాల, ప్రధాన బ్లాకులతో పాటు, ప్రయోగశాలలు, లైబ్రరీ గది, లెక్చర్ హాల్స్, బయోమెడికల్ వేస్ట్ డిస్పోజబుల్ రూమ్, వంటగది, క్యాంటీన్ ఉన్నాయి. మచిలీపట్నం మెడికల్ కాలేజీ 64.38 ఎకరాల్లో విస్తరించి ఉంది.

ఇందులో 13 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలను ఎంఈఐఎల్ చేపట్టింది. సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఈ కళాశాల నిర్మాణ ప్రాంత నేల స్వభావాన్ని దృష్ట్యా నిర్మాణాలు పటిష్టంగా ఉండేలా బలమైన పునాదుల కోసం జియోటెక్స్‌టైల్, జియోగ్రిడ్, గ్రాన్యులర్ సబ్-బేస్ వంటి వినూత్న పద్ధతులను ఎంఈఐఎల్ ఉపయోగించింది. నిర్మాణాన్ని మరింత సులభతరం చేయడానికి, ఉప్పు లేని నీటిని నిల్వ చేయడానికి జియో మెమోరియల్ షీట్ల సహాయంతో 1.15 కోట్ల లీటర్ల సామర్థ్యం గల ప్రత్యేక నీటి నిల్వ ట్యాంక్‌ను ఎంఈఐఎల్ నిర్మించింది.ఇక్కడ రోజువారీ నిర్మాణ పనులకు దాదాపు 50 వేల లీటర్ల నీరు అవసరం.ఇన్-పేషెంట్ డిపార్ట్‌మెంట్, అవుట్-పేషెంట్ డిపార్ట్‌మెంట్, డయాగ్నస్టిక్ బ్లాక్, మెడికల్ కాలేజ్ మొదలైన నిర్మాణాలు ఇప్పటికే పూర్తి అవ్వగా మరికొన్ని పనులు కొనసాగుతున్నాయి. హేలాపురి ప్రజల ఐదు దశాబ్దాల కోరికను నెరవేర్చుటంలో ఏలూరు వైద్య కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేయటం ద్వారా ఎంఈఐఎల్ భాగస్వామి అయింది. ఈ కళాశాలలో 11 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక వైద్య కళాశాల, 24/7 అక్యూట్ కేర్ బ్లాక్, మాతాశిశు సంరక్షణ భవనం, హాస్టల్స్, స్టాఫ్ క్వార్టర్స్, రోగులు, సహాయకుల వసతి గృహం,క్యాంటీన్ల విస్తరణ వంటివి ఎంఈఐఎల్ చేపట్టి ఐదు కీలక బ్లాకుల పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చింది.

# ప్రోటోకాల్ కు అర్థం తెలీని వైసీపీ కార్పొరేటర్లు సవాళ్లు విసరడం హాస్యాస్పదం




మచిలీపట్నం టౌన్ సెప్టెంబర్ 13 ప్రజాపాలన : మచిలీపట్టణం మునిసిపల్ కార్పొరేషన్ లో నూతన మేయర్ ప్రమాణ స్వీకారం సందర్భంగా మాజీ మంత్రి పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ లు ఇచ్చిన సమాధానంకు వైసీపీ కార్పొరేటర్ లు కెమెరాల సాక్షిగా బెదిరింపులకు దిగి నాలుక కోస్తా, తాత తీస్తా, బందరులో తిరగలేరు లాంటి బజారు మాటలతో బయపెట్టడాన్ని తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు ఖండిస్తూ ఏర్పాటు చేసిన మీడియా తో కార్పొరేటర్లు సమతా కీర్తి, అన్నం ఆనంద్, రాళ్ల కొట్టు రాము, దేవరపల్లి అనిత, దిద్ద కుంట సుధాకర్ లు మాట్లాడుతూ.. వైసీపీ కార్పొరేటర్లు సభ్యత సంస్కారం మరచి బజారు మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు తప్ప, భాద్యత యుతమైన సమాధానం చెప్పలేక, లేకి మాటలతో దౌర్జన్యం చేస్తున్నారు. మంద బలం ఉందని కౌన్సిల్ లో, అధికార బలం ఉందని మీడియా ముందు విచ్చల విడి తనాన్ని ప్రదర్శిస్తున్నారు. అధికారం శాశ్వతం కాదు, తాత్కాలికమైన అధికారాన్ని చూసుకుని గంజాయి మత్తులో మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు వారికీ త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పక మానరు. అధికార పక్షం అభివృద్ధి గురించి మాట్లాడుతారు అనుకుంటే నాలుక కోస్తాం, తాట తీస్తాం, బందరులో తిరగలేరు, లాంటి దిగజారుడు మాటలతో వారి స్థాయిని, వారి రౌడీ మనస్తత్వాన్ని బయట పెట్టుకున్నారు.
అభివృద్ధి చేయలేక దబాయింపు మాటలు మాట్లాడుతూ చర్చకు రా, నా మనసులు వస్తారు, నీకు సమాధానం చెబుతారు. సెంటర్లో తేల్చుకుందాం అని సవాళ్ళు విసురుతున్నారు. అసలైన అభివృద్ధి మీరు చేసి ఉంటే ధైర్యంగా శ్వేతా పత్రం విడుదల చేయొచ్చు, లేదా విలేకరుల సమావేశం పెట్టి మీ అభివృద్ధిని మీడియా ముఖంగా చెప్పవచ్చు, అది వదిలేసి, ఎక్కడికి రావాలి, మీరొస్తారా, టైం నేను చెప్పాలా మీరు చెబుతారా అని డొంక తిరుగుడు సమాధానం చెప్పడంతోనే మీరు బందరుకు చేసింది, చేసేది ఏమి లేదని తెలిసిపోయింది. ఇంకా ఏదో అధికారం వుంది కదా అని విర్ర వీగుతున్నారు, మరో నాలుగు నెలలు పోతే ఆ అధికారం కూడా మీనుండి ప్రజలు పేకేసేందుకు సిద్ధంగా వున్నారు అది గుర్తుంచుకోవాలి అని హితవు పలికారు. ప్రోటోకాల్ కు అర్థం తెలీని వైసీపీ కార్పొరేటర్లు సవాళ్లు విసరడం హాస్యాస్పదంగా వుంది. ఒకరు డివిజన్ క్రమంఅని, ఆల్ఫా బెట్ లాగా అంటారు, సరైన అవగాహనా లేని వారంతా కలసి మా మీద బురద జల్లాలని, భయపెట్టాలని ప్రత్నిస్తున్నారు. ఇలాంటి ఉడుత ఊపులకు తెలుగుదేశం పార్టీ వారు ఎవరు భయపడరు అది వైసీపీ పార్టీ గుర్తు పెట్టుకోవాలి. మీ గురించి మాట్లాడితే ఎదో చేస్తామని తొడలు కొడుతున్నారు.. ప్రశ్నించడం మా తప్పైతే ఇక పై కూడా ప్రశ్నిస్తూనే ఉంటాం. ఎవరికీ భయపడే ప్రసక్తి లేదు. అధికార పార్టీ తప్పులని ప్రశ్నించడమే ప్రతిపక్ష పార్టీ పని, ఇందులో వెనక్కు తగ్గేది లేదు చూస్తాం మీరు ఎం చేస్తారో, ప్రజలు విజ్ఞులు ఎవరు పని చేస్తున్నారు, ఎవరు మాటలు చెబుతున్నారు వచ్చే ఎన్నికల్లో తేల్చి, ఎవరి స్థానం ఏంటో కూడా గుర్తు చేశారు. అధికారం వుంది అని విర్ర వీగితే తరువాత పరిణామాలు కూడా అందుకు తగ్గట్టు గానే ఉంటాయి అని తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు హెచ్చరించారు.

## గాంధీపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

నరసాపురం, సెప్టెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) :మహాత్మా గాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని స్థానిక వై.ఎన్. కళాశాలలో సెప్టెంబర్ 21, 22వ తేదీలలో వై.ఎన్ కళాశాల, గాంధీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో స్కూలు, కాలేజీ విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏపీవి అప్పారావు, గాంధీ అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ పులపర్తి వెంకట సుబ్బారావులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21వ తేదీన పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల వేషధారణ పోటీలు, అనంతరం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంపై పాఠశాల, కాలేజీ విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. 22వ తేదీన కాలుష్యాన్ని ఆపండి-భూమిని కాపాడండి అనే అంశంపై కళాశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, అనంతరం నేటి ప్రపంచంలో గాంధీయన్ సూత్రాల అవశ్యకత అనే అంశంపై వ్యాసరచన పోటీలను పీజీ సెమినార్ హాలులో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. డ్రాయింగ్ పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు చార్టులు, వ్యాసరచన పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు తెల్ల పేపర్లను అధ్యయన కేంద్రం వారు అందజేస్తారని మిగిలిన పెన్సిల్, రబ్బరు వంటి వస్తువులను విద్యార్థులు వారే తెచ్చుకోవాలని తెలిపారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు గాంధీ జయంతోత్సవాలలో బహుమతులను, సర్టిఫికెట్లను అందజేస్తామని కావున పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం పోటీల్లో పాల్గొనే విద్యార్థుల వివరాలను ఈ నెల 19వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు తెలియజేయాలని పూర్తి వివరాలకు డాక్టర్ పులపర్తి వెంకటసుబ్బారావు, డైరెక్టర్ గాంధీయన్ స్టడీ సెంటర్, ఫోన్ నెంబర్ 8985261329 ను సంప్రదించాలని వారు ప్రకటనలో తెలిపారు.

## వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతో జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడు: డాక్టర్ చదలవాడ అరవింద బాబు.



పల్నాడు జిల్లా. నరసరావుపేట .సెప్టెంబర్ 13 (ప్రజా పాలన ప్రతినిధి): టిడిపి అధినేత జాతీయ అధ్యక్షులు చంద్రబాబుగారికి సంఘీభావంగా రిలే నిరాహార దీక్షలో నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు మద్దతు తెలిపిన అఖిలపక్ష నేతలు ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం బాబు పోరాడితే రాష్ట్ర వినాశనం కోసం పనిచేసే సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పైశాచిక ఆనందం కోసం రాష్ట్రాన్ని బలి చేస్తున్నారని ధ్వజమెత్తారు ,కక్ష సాధింపు కోసం అక్రమ కేసులు బనాయించి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించి, ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన నారా చంద్రబాబునాయుడు ని అరెస్టు చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలోనే బ్లాక్ డే అన్నారు కేసులకు నాయకులు కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదు చంద్రబాబు నాయుడు విడుదల అయ్యే వరకు మా పోరాటాలు ఆగవని తెలియజేశారు అనంతరం సాయంత్రం డాక్టర్ సెల్ నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు దీక్ష విరమింప చేశారు . ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబుకు తోడుగా కిర్లంపూడిలో మేము సైతం రిలే నిరాహార దీక్షలు




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు బాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్షలు మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసినందుకు ప్రతి ఒక్కరూ పోరాడవలసిన అవసరం ఉందని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ రిలే నిరాహార దీక్షలో కొనసాగుతాయని తెలిపారు. అదేవిధంగా వారం రోజులకు కార్యాచరణ ప్రకటించడం జరిగిందని,నియోజవర్గం వ్యాప్తంగా రేపటినుండి జగ్గంపేటలో రిలే నిరాహార దీక్షలు చేపట్టడంతో పాటు ప్రతిరోజు గ్రామ ముఖ్య కూడలిలో కూడా రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని,అదేవిధంగా బాబుకు తోడుగా కరపత్రాలు కూడా సిద్ధంగా ఉన్నాయని బుధవారం రాత్రికి అన్ని గ్రామాలకు అందించడం జరుగుతుందని రేపు అన్ని గ్రామాల్లో ప్రజలకు పంపిణీ చేయాలని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడాల శ్రీలతరాంబాబు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తూము కుమార్,కుర్ల చినబాబు,మాదిరెడ్డి విజయలక్ష్మి నూరిబాబు,వీరంరెడ్డి కాశిబాబు, ఆళ్ల శ్రీమన్నారాయణ,కంచుమర్తి రాఘవ,మద్దాల మణికంఠ,గండే చల్లారావు,ఇంటి చెల్లారావు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## కడిగిన ముత్యములా చంద్రబాబు బయటకు వస్తాడు

**నల్లపాటి రామచంద్ర ప్రసాద్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 13 (ప్రజా పాలన ప్రతినిధి. ):కడిగిన ముత్యముల చంద్రబాబు బయటకు వస్తాడని రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్ త్వరలో పోతాడని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ రాము అన్నారు బుధవారం విలేకరుల సమావేశంలో నల్లపాటి రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆలోచన చేయాలని జగనకు అంటిన అవినీతి మచ్చను చంద్రబాబుకు అంటించాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని అన్నారు స్కిల్ డెవలప్మెంట్ లో 300 కోట్ల రూపాయలు దోచుకున్నాడని అవినీతి చేశాడని చంద్రబాబును ఇబ్బంది చేస్తున్నారని అన్నారు . సిమన్ కంపెనీ తో కలిసి అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని అన్నారు. సీమ న్ కంపెనీ మంచి సాఫ్ట్వేర్ మాత్రమే తయారు చేసిందని దానికి సపోర్టుగా హార్డ్వేర్ సాఫ్ట్వేర్ ద్వారా డిజి టెట్ ద్వారా జరిగిందని అన్నారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ యూనివర్సిటీలోనూ ఇంజనీరింగ్ కాలేజీల్లోనూ 36 సెంటర్లో ఏర్పాటు చేశారని అన్నారు. ఎవరైనా జీవీఎస్టీ ఎగ్గొడితే వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు చంద్రబాబుపై 300 కోట్ల రూపాయలు దోచుకున్నాడని అతని జైల్లో పెట్టటం అన్యాయమని రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న అధికారులపై న్యాయపోరాటం చేస్తామని కొంతమంది అధికారులు తప్పుడు ఆలోచనలతో న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించారని వారిపై న్యాయపోరాటం చేస్తామని అన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టినం తమాత్రాన తెలుగుదేశం పార్టీ ఎక్కడికి పోదని తెలుగు తమ్ముళ్లు తెలుగుదేశం కార్యకర్తలు రానున్న ఎన్నికల్లో సిద్ధంగా ఉన్నారని 161 సీట్లు తెలుగుదేశం పార్టీ గెలుచుకుంటుందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ లో 20 లక్షల మంది నిరుద్యోగులు ట్రైనింగ్ చేశారని సుమారు 75 వేల మంది ఇతర దేశాల్లో లక్షల జీతాలు తీసుకుంటూ ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలు నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశాడని అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించే విధంగా కృషి చేయాలని చంద్రబాబుకు అండగా ఉండాలని నల్లపాటి రాము పిలుపునిచ్చారు.

## తెదేపా నేతల దీక్షకు జనసేన సంఘీభావం



భీమవరం, సెప్టెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన వ్యక్తంచేస్తూ భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు బుధవారం జనసేనపార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. తమ అధినేత చంద్రబాబును వైసిపి ప్రభుత్వం అక్రమంగా జైలులో పెట్టినందున తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి బుధవారం తన పుట్టినరోజు మానుకొని నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మెంటే పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ కు దమ్ము ధైర్యం ఉంటే ప్రజాక్షేత్రంలోకి రావాలని సవాల్ విసిరారు. పరదాల ముసుగులో విదేశీ పర్యటనలో ఉన్న జగన్ కు చంద్రబాబును అణిచివేయడం వైసీపీ వల్ల కాదని విమర్శించారు. జనసేన రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడు కనకరాజు సూరి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టుకు జగన్ మూల్యం చెల్లించుకోక తప్పదని వచ్చే ఎన్నికలలో వైసీపీ ఓటమి ఖాయమని అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు కనకరాజు సూరి, చెనమల్ల చంద్రశేఖర్, సుంకర రవి, మోకా శ్రీనివాస్, మాగాపు ప్రసాద్, రామాయణం శ్రీనివాస్, దారపురెడ్డి త్రివిక్రమ్, నాగిడి శ్రీనివాస్, ఏడుకొండలు, అప్పారావు, రవి, పాశం హరి, భగత్ సింగ్, చెన్ను రవి, ఉండవల్లి శ్రీనివాస్, అమరాపల్లి సతీష్, ఆరుగొలను పద్మ, శ్యామల, మీనాక్షి, ప్రతిభ, పూర్ణిమ, టిడిపి నాయకులు వేండ్ర శ్రీనివాస్, మెరగాని నారాయణమ్మ, మామిడిశెట్టి ప్రసాద్, రేపు వెంకన్న, బొడ్డు మోహన్, యరకరాజు గోపాలకృష్ణరాజు, వీరవల్లి శ్రీనివాస్, గంటా త్రిమూర్తులు, వీరవాసరం, భీమవరం మండలాలు, భీమవరం పట్టణ నాయకులు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే క్రీడాస్ఫూర్తి అలవరచుకోవాలి: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే క్రీడాస్ఫూర్తిని అలవరచుకోవాలని ప్రముఖ విద్యావేత్త,సామాజికవేత్త, ప్రజానాయకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట మండలం కాట్రావులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బాలుర క్రీడలను ఈరోజు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో రానిస్తే ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రతి మనిషిలోనూ కొన్ని నైపుణ్యాలు దాగి ఉంటాయని, వారిలో ఉన్న నైపుణ్యాలను ఎవరికి వారు తెలుసుకొని సానపెట్టాలని, అలా మనలో ఉన్న బలాలను పెంచుకుపోతే ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకుంటామని విద్యార్థులకు సూచించారు. ఇప్పుడు ఉన్న పిల్లలు క్రీడా స్థలాలకు వెళ్ళి ఆడుకోవడం లేదని, సెల్ ఫోన్లు లో ఆడుకుంటున్నారని, దీని వల్ల ఆరోగ్యం పాడై కంటి సమస్యలు, నరాల సమస్యలు వస్తాయని అన్నారు. చక్కగా గ్రౌండ్లో ఆడుకుంటే చక్కటి శారీరక, మానసిక ఆరోగ్యం చేకూరుతుంది అన్నారు. క్రీడాకారులను రఘురామ్ పరిచయం చేసుకుని వారికి అల్ ది బెస్ట్ తెలియజేసారు. వాలీబాల్,ఖో ఖో,కబడ్డీ, షేటిల్ తదితర క్రీడలు మండల స్థాయిలో నిర్వహించి నియోజకవర్గ స్థాయికి క్రీడాకారులను ఎంపిక చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు పి.శ్రీనివాసరావు, ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎ. శిరీష, సెక్రెటరీ బి.వి.వి. సత్యనారాయణ మూర్తి, గోపాలకృష్ణమూర్తి, వ్యాయమ ఉపాధ్యాయులు యన్. శ్రీనివాస్, మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు బి. మురళి కుమార్, బి. శివ, యన్. శ్రీనివాస్, బి.స్వరూపా రాణి, యూ. వీరబాబు, డి. సోమరాజు, పి. సత్యనారాయణ,కె. శ్రీనివాస్, మండలంలో వివిధ పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు హుండి లెక్కింపు ద్వారా రూ. 64.66 లక్షల ఆదాయం




చౌడేపల్లి సెప్టెంబర్ 13 ప్రజా పాలన : శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ. 64,66,529లు ఆదాయంగా సమకూరినట్లు ఈవో చంద్రమౌళి తెలిపారు కొండపై బుధవారం ఆలయంలో 58 రోజులకు గాను హుండీ లెక్కింపు నిర్వహించామన్నారు ఈ హుండీ లెక్కింపులో నగదు తో పాటు 35 గ్రాముల బంగారం 594 గ్రాముల వెండి యు ఎస్ ఏ, ఫిలాఫినే, కువైట్ కరెన్సీని భక్తులు అమ్మవారికి కానుకలుగా సమర్పించినట్లు ఆయన వివరించారు అదేవిధంగా రణభేరి గంగమ్మ ఆలయంలోని హుండీ లెక్కింపు ద్వారా రూ. 48,612లు ఆదాయం వచ్చిందన్నారు సాధారణంగా శ్రావణమాసం, అందులోనూ అధిక శ్రావణమాసంలో అమ్మవారికి ఇంతటి ఆదాయం రావడం ఇదే ప్రథమం మదనపల్లి ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ రెడ్డి ఆలయ అధికార అర్చక పోలీసు సప్తగిరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

## 19 మంది వృద్ధులకు నూతన పెన్షన్ పంపిణీ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. .సెప్టెంబర్ 13 (ప్రజా పాలన ప్రతినిధి. ): నరసరావుపేట లోని క్రిస్టియన్ పాలెం లో 19 మంది వృద్ధులకు నూతన పెన్షన్ మంజూరు చేసి అందించడం జరిగింది. మన ముఖ్యమంత్రిలి లిగౌరవనీయులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మరియు శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో ఐదవ వార్డు సచివాలయం నందు సుమారు 19 పెన్షన్లు నూతనంగా మంజూరు అయినవి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి మరియు మన శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా 19 పెన్షన్లను వైయస్సార్సీపి సీనియర్ నాయకులు కాకుమాను మంగపతి రెడ్డి , కందుల ఎజ్రా ,డైరెక్టర్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మరియు పంగులూరు విజయ్ కుమార్ , కుక్కల పౌలు సచివాలయం అడ్మిన్, చెన్నయ్య వెల్ఫేర్ అసిస్టెంట్ షేక్ సుభాని , రెడ్ క్రాస్ డైరెక్టర్ బండారు పున్నయ్య మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన



కడపజిల్లా : బద్వేలు బద్వేలు పట్టణంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువ నాయకులు రితీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన రిలే నిరాహార దీక్షలు నిరాహార దీక్ష చేపట్టారు టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నాయకుడు రితీష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలగా అక్రమ అరెస్టులతో నాయకులు కార్యకర్తలకు ఎంతో ఇబ్బంది పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం మా నాయకున్ని కూడా అక్రమంగా అరెస్టు చేసి ఇబ్బంది పెడుతోందని అక్రమ అరెస్టులకు నిరసనగా శాంతియుతంగా నిరసన తెలపాలనే నిర్ణయించుకున్నామని తెలిపారు స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి జరుగుతుందని ప్రచారం చేస్తున్నారని లక్షలాది మందికి 30 ఉపాధి జరిగిందని గమనించడం లేదని వారు దుయ్యబట్టారు.రేపు ప్రజా కోర్టులో మీ నాయకులకు ప్రజల తీర్పుతో అర్థమవుతుందని ఈ అక్రమ కేసుల నుండి మా నాయకుడు ఏ తప్పు చేయనివాడిగా బయటికి వస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా ఓబులాపురం రాజశేఖర్ టిడిపి సీనియర్ నాయకులు కుంకుల రాంబాబు తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్ భాష, పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి, మహిళా నేత ఝాన్సీ రాణి 13వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ హాసన్ మిత్తికాయల రమణ మహిళా కౌన్సిలర్లు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు


## ఇది ఆరంభం మాత్రమే

### తెలుగుదేశం పార్టీ సత్తా ఏంటో వైసీపీ ప్రభుత్వానికి చూపుతాం: కొల్లు



మచిలీపట్నం టౌన్ సెప్టెంబర్ 13 ప్రజాపాలన : నారా చంద్రబాబు నాయుడు పై రాజకీయ ప్రేరేపిత కుట్రలో భాగంగా కక్ష పూరిత అరెస్ట్ కు నిరసనగా మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వమే.. ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తోంది అని అన్నారు. ఏపీలో 2019 నుంచే చీకటి రోజులు మొదలయ్యాయిబ్చంద్రబాబు అరెస్ట్ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని జగన్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు వైసీపీకి అనుబంధంగా సీఐడీ, పోలీసులు పనిచేస్తున్నారు జైల్లో చంద్రబాబు పడుకోవడానికి కనీస వసతులు కూడా కల్పించడం లేదు. ప్రజల్లో తెలుగు దేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి జగన్‌కు భయం పట్టుకుంది అని అన్నారు అందుకే ఎలాంటి ఆధారాలు లేకుండా కక్ష సాధింపుతోనే కుట్ర చేశారు చంద్రబాబు ని జైలుకు పంపారు.రాష్ట్రంలో సంక్షేమాన్ని గాలికొదిలేసి ప్రతిపక్షాలపై కక్ష సాధింపులే లక్ష్యంగా జగన్ పనిచేస్తున్నారు జగన్ జైలుకు వెళ్లొచ్చారని అందరినీ జైలుకు పంపాలని కుట్రలు చేస్తున్నాడు. చంద్రబాబు 45 ఏళ్లపాటు నిజాయతీగా ప్రజాసేవ చేసిన వ్యక్తిస్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల్లో ఎంతోమంది శిక్షణ పొందారు ఒక్కసారి తెలుసుకోవాలని హితవు పలికారు. గుజరాత్ స్కిల్?డెవలప్?మెంట్ గురించి మోదీని ప్రశ్నించే ధైర్యం జగన్?కు ఉందా? అని ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా సీమెన్స్ అనేక కంపెనీలకు సాఫ్ట్ వేర్?ను అందిస్తుంది ఏపీ స్కిల్ డెవలప్?మెంట్ కార్పొరేషన్?లో ఎలాంటి స్కామ్ జరగలేదు స్కామ్ జరిగిందని చంద్రబాబును అరెస్టు చేయడం దురదృష్టకరం అని స్కిల్ డెవలప్?మెంట్ కేసుపై డిజెన్? టెక్ ఎండీ వివరణ కూడా వివరణ ఇచ్చారు అని అన్నారు. చంద్రబాబును నేను ఎప్పుడూ కలవలేదు అన్నారు రెండు లక్షల మందికి స్కిల్ డెవలప్?మెంట్ ట్రైనింగ్ ఇచ్చామన్నారు స్కీమ్?కు సంబంధించి వివరిస్తూ వీడియో రిలీజ్ కూడా చేసారు. అసలు ఒక్క మనిషి కూడా ఫిర్యాదు లేని కేసులో చంద్ర బాబు ని జైలుకు పంపి వారి కక్ష సాధించు కున్నారు.ఈ వైసీపీ ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలే పరిస్థితీ లేదు. ఇది ఆరంభం మాత్రమే.. నివురు గప్పిన నిప్పుల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వున్నారు. ఒక్క సారి మనలోని ఆవేశం కట్టలు తెంచు కుంటే ఈ వైసీపీ పార్టీ బంగాళా ఖాతంలో కలసి పోతుంది అని కొల్లు రవీంద్ర స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

### చంద్రబాబు విడుదల కావాలని పూజలు చేసి 108 కోబ్బరికాయలు కొట్టిన తెలుగు మహిళాలు



గుడివాడ : చంద్రబాబు జైలు నుండి త్వరగా బయటికి రావాలని కోరుతూ తెలుగు మహిళా రాష్ట్ర నాయకురాలు సాయిన పుష్పవతి దంపతుల అధ్వర్యంలో 108 కొబ్బరి కాయులు కోట్టి ప్రతేక పూజలు చేశారు. బుధవారం స్థానిక మొయిన్‌రోడ్డులోని శ్రీవిఘ్నేశ్వర దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అధ్వర్యంలో తెలుగు మహిళలు విఘ్నేశ్వరుడికి ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు,తెలుగు మహిళ నేతలు, పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నరసరావుపేటలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆరవ రోజు దీక్ష



పల్నాడు జిల్లా .నరసరావుపేట. సెప్టెంబర్ 13 (ప్రజా పాలన ప్రతినిధి. )రానున్న ఎన్నికలలోపు వర్గీకరణ చేయకపోతే మాదిగలు తీసుకొని నిర్ణయానికి బిజెపి బలికావద్దని ఎమ్మార్పీఎస్ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో, పార్లమెంట్లో వర్గీకరణ చట్టబద్ధతకై చేస్తున్న పోరాటంలో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈనెల ఎనిమిదో తారీకు నుండి 22 వరకు జరిగే రిలే నిరాహార దీక్షలో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రంలో నీ నరసరావుపేటలో నీ దీక్ష శిబిరానికి స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు , మరియు పల్నాడు జిల్లా జనరల్ సెక్రెటరీ అయినా, పట్టా కిరణ్ కుమార్ మరియు తెలుగుదేశం నాయకులు ఈ దీక్షకు వచ్చి మద్దతు తెలియజేశారు, వారికి పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ కమిటీ పరంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము, బుధవారానికి 6 రోజు, రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు కొనసాగుతున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి మాదిగ మాదిగ ఉప కులాలు ఎస్సీ వర్గీకరణ పట్ల, ఎంత కోరికతో ఉన్నారో అర్థం చేసుకొని ఈ నెలలో జరుగుతున్న ప్రత్యేకత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి, ఆర్టికల్ 341, సవరణ చేసి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధ కల్పించి, మాదిగ మాదిగ కులాలకు న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాలను కోరుతున్నాము, లేనియెడల మాదిగల ఆవేదన ఆవేశంగా మారి, రానున్న ఎన్నికల్లో మాదిగల తీసుకునే నిర్ణయానికి బలి కావద్దని హెచ్చరిస్తున్నాము, ఈ దీక్షలో పాల్గొన్నవారు .కనుమూరి కోటేశ్వరరావు మాదిగ, ఎంఎస్పి పల్నాడు జిల్లా కన్వీనర్, మల్లవరపు బాబు మాదిగ ఎం ఎస్ పి పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు, పోలిపోగు రాములు మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు, చిరుగురి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి, అమ్మ ఆత్మీయ అనాథ శరణాలయం చైర్మన్ మల్లేశ్వరి గారు, అరివేణి నాగేంద్రబాబు మాదిగ, మాదిగ యువసేన టౌన్ అధ్యక్షులు, కారసాల బుల్లబ్బాయి మాదిగఈ దీక్షలో తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతులమీదుగా కొత్త పింఛన్ల పంపిణీ



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అర్హతే ప్రామాణికంగా నూతన పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. మధురానగర్ సాయిబాబా కాలనీలో స్థానిక కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతితో కలిసి బుధవారం ఆయన కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. చంద్రబాబు గత ఐదేళ్ల పాలనలో ఒక్క కొత్త పింఛన్ ఇచ్చిన దాఖలాలు లేవని కానీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏటా రెండు పర్యాయాలు నూతన పింఛన్లు అందిస్తున్నట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. టీడీపీ హయాంలో నియోజకవర్గంలో కేవలం 17 వేలు మాత్రమే ఉన్న పింఛన్లను ఈ ప్రభుత్వంలో 26,118 మందికి పెంచడం జరిగిందని మల్లాది విష్ణు అన్నారు. మొదటి విడతలో 645., రెండో విడతలో 813 కలిపి మొత్తం ఈనెలలో 1,458 మందికి కొత్త పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు. దీంతో నియోజకవర్గంలో పింఛన్ల సంఖ్య 27,576 కి చేరిందన్నారు. గతంలో పోలిస్తే దాదాపు 10 వేల మందికి అధికంగా ఈ ప్రభుత్వం పింఛన్ ను అందజేస్తున్నట్లు చెప్పారు. అంతే కాకుండా పింఛన్ అర్హతను 65 ఏళ్ల నుంచి 60 ఏళ్లకు తగ్గించడం ద్వారా ఎన్నో లక్షల మందికి నూతన పింఛన్లు తీసుకునేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. చంద్రబాబు హయాంలో ఎన్నికలకు మూడు నెలల ముందు వరకు రాష్ట్రంలో 39 లక్షల మందికి మాత్రమే పింఛన్లు పంపిణీ చేస్తే.. వైఎస్ జగన్ సీఎం అయ్యాక సంతృప్త స్థాయిలో అర్హులందరికీ వంద శాతం పింఛన్ల మంజూరు చేసి 65.98 లక్షల మందికి అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు.

## ఓ ఎస్ జీ ఫౌండేషన్ మరియు స్నేహ మిత్ర ఆర్మీ యూత్ క్లబ్ సంయుక్త మెగా రక్తదాన శిబిరం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 13:విశాఖ జిల్లా ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ ఓ ఎస్ జీ ఫౌండేషన్ మరియు స్నేహ మిత్ర ఆర్మీ యూత్ క్లబ్ సంయుక్తంగా న్యూ లైఫ్ బ్లడ్ సెంటర్ సముక్తంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు దీనికి ముఖ్య అతిథిగా హాజరైన గోండు సీతారాం చైల్డ్ రైట్స్ కమిషనర్, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ యస్ రేనుకయ్య విచ్చేశారు నూతనంగా ఏర్పడిన స్నేహ మిత్ర ఆర్మీ యూత్ క్లబ్ వారిని అభినందిస్తూ ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చెయ్యడం దానికి మనల్ని ఆ మాకు ఎంతో సంతోషంగా ఉంది అని ఇరు సంస్థలను కొనియాడారు మీ వంటి యువత సేవ అనే మార్గం ఎన్నుకోవడం మంచి విషయం అని తెలియజేశారు, ఓ ఎస్ జీ ఫౌండేషన్ శివ దళాయి కి ఇది 32 వా రక్తదాన శిబిరం ఇప్పటికే గతంలో 1821 యూనిట్ల సేకరించం ఈ రోజు రక్తదాన చేసిన వారితో కలిపి 1845 శివ 13 సార్లు రక్తదానం చేశారు,అదే విధంగా స్నేహ మిత్ర ఆర్మీ యూత్ క్లబ్ రాజేష్ కూడా ఎన్నో స్వచంద రక్తదాన శిబిరాలు నిర్వహించి తను కూడా ఒక సమస్త ప్రారంభించడం మంచి ఉదేసం అని పేర్కొన్నారు భీమిలి నియోగికవర్గంలో తరచూ శిబిరాలు నిర్వహించి మా మీద గౌరవంతో వచ్చిన రక్త దాతలకు మా సంస్థ నుంచి పాదాభివందనం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దినేష్,రాజేష్, చందు,సాయి,మధురిమ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు .

## పురందేశ్వరి చేతుల మీదుగా అక్కినేని నాగేశ్వరరావు సెంటినరీ అవార్డ్స్ పోస్టర్ ఆవిష్కరణ




విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి సెప్టెంబర్ 13 : దివంగత నటులు అక్కినేని నాగేశ్వర రావు శతజయంతిని పురస్కరించుకొని ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ అఫ్ ఇండియా మరియు తెలుగు సినిమా వేదిక సంస్థలు సినీ రంగంతో పాటు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారిని ఏ ఎన్ ఆర్ సెంటినరీ పాన్ ఇండియా అవార్డ్స్ పేరిట ఈ నెల 20వ తేదీన హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ ఆడిటోరియం లో సత్కరించనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శతజయంతి వేడుక పోస్టర్ ని మాజీ కేంద్రమంత్రి శ్రీమతి పురందేశ్వరి విజయవాడ లో ఆవిష్కరించారు. హైదరాబాద్ లో జరిగే ఈ వేడుకకు ముఖ్య అతిధిగా విచ్చేయనున్న పురందేశ్వరి మాట్లాడుతూ తనకు బాబాయి వంటి మహానటులు అక్కినేని గారి శతజయంతి వేడుకకు ఆహ్వానించడం చాలా ఆనందంగా వుంది.ఎఫ్ టి పీ సీ ఇండియా అధ్యక్షులు చైతన్య జంగా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో సుపరిచుతులైన ఏ ఎన్ ఆర్ గారి వేడుకను పాన్ ఇండియా స్థాయిలో నిర్వహిస్తున్నామని , ఈ వేడుక నిర్వహించడాన్ని ఓ ఛాలెంజ్ గా తీసుకొని బహు రాష్ట్రాల సినీ సామాజిక రంగలవారిని సత్కరించనున్నామని అన్నారు. తెలుగు సినిమా వేదిక వ్యవస్థాపకులు వీస్ వర్మ పాకలపాటి మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర పరిశ్రమ మూల స్తంబాలలో ఒకరైన అక్కినేని గారి శతజయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ న్యూరో సర్జన్ పువ్వాడ రామకృష్ణ మరియు మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు పాతూరు నాగభూషణం, డాక్టర్ రాంచంద్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి. ): ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం నరసరావుపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందుల ఎజ్రా మాట్లాడుతూ ఎమ్మెల్యే గోపిరెడ్డికి మంచి ఆరోగ్యం ఇవ్వాలని దేవుని ప్రార్థిస్తూ , పాత గవర్నమెంట్ హాస్పిటల్ నందు సుమారు 150 మంది రోగులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . శాసనసభ్యుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి పుట్టినరోజు సందర్భంగా పాస్టర్ చేత ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంకే మ్ బాప్టిస్ట్ చర్చి ప్రెసిడెంట్ గుండాల పిచ్చిబాబు, మందపాటి రాజేష్, చావల ద్వారక, గొల్లమూడి దయాకర్, బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న తెదేపా నిరసన దీక్షలు



నరసాపురం, సెప్టెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టుచేసి జైలుకు తరలించడంపై నిరసన వ్యక్తం చేస్తూ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ద్వారా చంద్రబాబు నాయుడు లక్షల మంది నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగులను చేశారని తద్వారా లక్షల మందికి మంచి భవిష్యత్తు చూపారని అన్నారు. కానీ వైసిపి ప్రభుత్వం అవినీతి పేరుతో చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గ చర్యని ఆయన ఖండించారు. తమ అధినేతను అరెస్టు చేస్తే తాము ప్రజాస్వామ్య పద్ధతిల నిరసన వ్యక్తం చేయడానికి కూడా పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం శోచనీయమని ఆయన విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, తాడివాడ రమేష్ బాబు, మూస్కూడి రవి, కోరాడ పాపారావు, గుడాల నాని, ఎండి.మౌలాలి ఖాన్, మావూరి ఆనంద్, ఎండి. షాన్వాజ్ ఖాన్, నాగిడి రాంబాబు, గల్లా బాబ్జి, పట్టా మోహన్ బాబు, ముస్కుడి రాజాబాబు, సోమరాజు శ్రీనివాసరావు, జానా రాంబాబు, సమతం వెంకటేశ్వరరావు, జి రామారావు, దేశెట్టి సత్యనారాయణ, మేకా మధుసూదనరావు, పావురాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ ప్రత్యేక పూజలు



భీమవరం, సెప్టెంబర్ 13 (ప్రజాపాలన ప్రతినిధి) : చంద్రబాబు నాయుడు క్షేమంగా విడుదల కావాలని కోరుతూ భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మావుళ్ళమ్మ వారి ఆలయంలో చంద్రబాబు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు నుండి క్షేమంగా విడుదల కావడంకోసం మావుళ్ళమ్మ దేవాలయంలో ఆయన గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మైలాభత్తుల ఐజాక్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి పుట్టినరోజును చంద్రబాబును జైలులో ఉంచినందున జరుపుకోకుండా బుధవారం నిర్వహించే నిరాహార దీక్షలో పాల్గొంటున్నారన్నారు. కృష్ణ బలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు గంట త్రిమూర్తులు మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబు, జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, నియోజకవర్గ తెదేపా నేతలపై వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులనుండి క్షేమంగా బయటపడాలని మావుళ్ళమ్మ వారిని ప్రార్థించామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రేవు వెంకన్న, బి. పద్మ, చల్లబోయిన సుబ్బారావు, లంకి చిన్ని, చల్లబోయిన గోవింద్, పాల శ్రీరామదాస్, భూపతిరాజు బుజ్జిరాజు, పామర్తి వెంకటరామయ్య, విజ్జురోతు రాఘవులు, కటికల పల్లారావు, మాంతి గణపతి, కొండ్రు శ్రీనివాస్, మల్లువలస రాము, పంతం వెంకటసతీష్ బొక్కా శ్రీనివాస్, నల్లం గంగాధర్, నేదునూరి గంగాధర్, దొంగ వెంకటేశ్వరరావు, వాసర్ల ప్రభాకర్, ఎండి అసాంపాషా తదితరులు పాల్గొన్నారు.



## పెయిడ్ ప్రీమియర్స్ ను ప్లాన్ చేస్తున్న "లియో" టీమ్!



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ ప్రధాన పాత్రలో, టాలెంటెడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజు దర్శకత్వం లో తెరకెక్కుతున్న చిత్రం లియో. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే యూకే అడ్వాన్స్ బుకింగ్స్ లో ఈ చిత్రం సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. త్రిష హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అర్జున్, సంజయ్ దత్ లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే వీరికి సంబందించిన టీజర్ లకు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. తాజా బజ్ ప్రకారం, చిత్ర బృందం తమిళనాడులో విడుదలకు ఒక రోజు ముందు అంటే అక్టోబర్ 18న పెయిడ్ ప్రీమియర్లను ఏర్పాటు చేయడానికి ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో బెనిఫిట్ షోలకు అనుమతులు లేకపోవడంతో టీమ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ రూమర్ నిజమని తేలితే, ఇండియాలోని ఇతర ప్రాంతాలలో ప్రీమియర్ షోలను షెడ్యూల్ చేసే అవకాశం ఉంది. సెవెన్ స్ర్కీన్ స్టూడియోకి చెందిన %బూ% లలిత్ కుమార్ నిర్మించిన లియోలో ప్రియా ఆనంద్, మిస్కిన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, మాథ్యూ థామస్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుద్ రవి చందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

## త్రిష నెక్ట్స్ మూవీ నుండి ఇంట్రెస్టింగ్ అప్డేట్!





కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో కలిసి లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లియోలో సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ నటిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. తన తదుపరి చిత్రం లేటెస్ట్ అప్డేట్ ఇక్కడ ఉంది. లియో కంటే ముందు, త్రిష ది రోడ్‌లో కనిపించనుంది. ఇది రివెంజ్ డ్రామా గా తెరకెక్కుతోంది. అక్టోబర్ 6, 2023న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ చిత్రం నుండి మొదటి సింగిల్‌ను సెప్టెంబర్ 14, 2023న విడుదల చేయనున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ప్రోమో ను ఆవిష్కరించారు. అరుణ్ వసీగరన్ రచన మరియు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో డ్యాన్సింగ్ రోజ్‌గా పేరుగాంచిన షబీర్ కీలక పాత్రలో నటించారు. ఎఎఎ సినిమా నిర్మించిన ఈ చిత్రానికి సామ్ సిఎస్ సంగీత దర్శకుడు గా వ్యవహరిస్తున్నారు.

# గుంటూరు కారం.. మళ్లీ అలానేనా?



సూపర్ స్టార్ మహేశ్ బాబు-మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న గుంటూరు కారం సినిమా షూటింగ్ ఈ మధ్య కాస్త స్పీడెక్కింది. గ్యాప్ లేకుండా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సినిమా మొన్నటి వరకు స్లోగా సాగినప్పటికీ.. చిత్రానికి సంబంధించిన లీక్స్ సోషల్ మీడియాలో దర్శనమవుతూనే ఉన్నాయి. ఇప్పుడు తాజాగా మరో లీక్ బయటకు వచ్చింది. అదేంటంటే.. ఈ సినిమాకు సంబంధించిన కొంత షూట్ హైదరాబాద్ యూనివర్సిటీ ఉమెన్స్ కాలేజీలో జరిగిందట. అక్కడ జరిగిన షూట్ కు సంబంధించిన విజువల్స్ కొన్ని లీక్ అయ్యాయి. అవి కోర్టు సన్నివేశాలకు సంబంధించిన షూట్ అని తెలుస్తోంది. ఈ చిత్రంలోనూ సోషల్ మెసేజ్ ఉండే అవకాశం ఉన్నట్లుగా కూడా టాక్ వినిపిస్తోంది. ఇక ఇది తెలుసుకుంటున్న అభిమానులు.. సోషల్ మీడియాలో ఈ విషయంపై స్పందిస్తున్నారు. భిన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అసలే ఈ మధ్య మహేశ్ నుంచి వస్తున్న సినిమాలన్నీ సోషల్ మెసేజ్ లు ఎక్కువగా ఉంటున్నాయి. మహర్షి, భరత్ అనే నేను, శ్రీమంతుడు, సర్కారు వారి పాట.. ఇలా అన్ని కమర్షియల్ టచ్ ఇస్తూ సామాజిక అంశాలను చూపిస్తున్నారు. దీంతో మరోసారి మహేశ్ బాబు సినిమాలో సోషల్ మెసేజ్ చూడాలని ఆసక్తి లేదంటూ తెగ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతానికి ఫ్యాన్స్ అభిప్రాయాలు ఎలా ఉన్నప్పటికీ.. ఏదో ఒక మంచి విషయాన్ని బాగా చూపించగలిగితే..ఆటోమేటిక్ గా సినీ ప్రియులు, అభిమానులు వాటిని స్వీకరిస్తారు. ఎలాగో త్రివిక్రమ్ తన చిత్రాలను మొదటి నుంచి కమర్షియల్ యాంగిల్ లోనే చూపిస్తూ.. అందులోనే మంచి విలువలున్న సన్నివేశాలను హైలెట్ చేస్తుంటారు. కాబట్టి ఈసారి మహేశ్ బాబుతోనూ అలానే ఉండొచ్చు. కాకపోతే అది ఎలా ఉంటుందో, ఒకవేళ సోషల్ మెసేజ్ ఇస్తే అది ఏమై ఉంటుందో అన్న ఆసక్తి అభిమానుల్లో కలుగుతోంది. ఫైనల్ గా ఆలస్యమవుతూ వచ్చిన ఈ సినిమా షూటింగ్ ను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మేకర్స్ గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఎలాగైనా సినిమాను ఈ ఏడాదే పూర్తి చేసి.. చెప్పిన సమయానికి అంటే వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని పట్టుదలతో ఉన్నారు. ఇప్పటికే రిలీజైన మహేశ్ మాస్ లుక్స్ ప్రచార చిత్రాలు కూడా బాగానే ఆకట్టుకున్నాయి. చూడాలి మరి సినిమా ఏ రేంజ్ లో ఉంటుందో...

# మృణాల్ డెడికేషన్ కి తెలుగు ఆడియన్స్ ఫిదా..!




అవకాశాలు అందరికీ వస్తాయి కానీ వచ్చిన ఆ అవకాశాన్ని మనం ఎంత వాడుకున్నాం అన్న దాని మీద ఏ పరిశ్రమలో అయినా కెరీర్ గ్రాఫ్ పెరిగేలా చేస్తుంది. చేస్తున్న పనిలో సిన్సియారిటీ ఉంటే ఆలస్యమైనా సరే విజయం మన సొంతం అవుతుంది. ఈ విషయాన్ని తూచా తప్పకుండా పాటించే వారికి అవకాశాలే కాదు విజయాలు తోడు ఉంటాయి. ఇంతకీ ఇక్కడ విషయం ఏంటి అంటే సీతారామం తో సూపర్ హిట్ అందుకుని తెలుగు ప్రేక్షకుల్లో సీతా మహాలక్ష్మిగా పేరు తెచ్చుకున్న మృణాల్ ఠాకూర్ సినిమా పట్ల తనకున్న డెడికేషన్ తో అందరినీ సర్ ప్రైజ్ చేస్తుంది. మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నానితో హాయ్ నాన్న, విజయ్ దేవరకొండతో ఒక సినిమా చేస్తుంది. ఈ రెండు సినిమాల్లో ఆమె పాత్రకు మంచి వెయిట్ ఉందని ఫిల్మ్ నగర్ టాక్. కథానాయిక ప్రాధాన్యత ఉన్న సినిమాల్లోనే నటించాలని ప్లానింగ్ లో ఉన్న మృణాల్ కు తెలుగులో అలాంటి అవకాశాలే వస్తున్నాయి. నాని హాయ్ నాన్న సినిమా షూటింగ్ దాదాపు చివరి దశకు చేరుకుంది. విజయ్ తో చేస్తున్న సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే తనకు ఇంతటి స్టార్ క్రేజ్ ఇచ్చిన తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యేలా మృణాల్ తెలుగు నేర్చుకుంటుంది. సినిమా కోసం తన హోం వర్క్ గా తెలుగు ట్యుటోరియల్స్ చూస్తుంది మృణాల్. తెలుగు నేర్చుకుని అర్ధం చేసుకుని తెలుగు మాట్లాడాలని ఉత్సాహంగా ఉంది. అంతేకాదు సొంతంగా డబ్బింగ్ కూడా చెప్పాలని అనుకుంటుంది అమ్మడు. మృణాల్ ఠాకూర్ తెలుగు నేర్చుకునేందుకు పెడుతున్న ఎఫర్ట్ ని చూసి తెలుగు ఆడియన్స్ ఫిదా అయ్యారు. అంత కష్టపడుతుంది కాబట్టే ఆమె అలా నక్సెస్ ట్రాక్ లో ఉందని అంటున్నారు. సీతారామం సినిమాలో సీత పాత్రలో మరో హీరోయిన్ ను ఊహించుకోవడం కష్టం అనిపించేలా చేసింది మృణాల్. ఆ సినిమా వల్ల తెలుగులో మంచి ఫాలోయింగ్ ఏరపరచుకున్న మృణాల్ సెలెక్టెడ్ గా సినిమాలు చేస్తూ వస్తుంది. ఈ డిసెంబర్ లో మృణాల్ నానిల హాయ్ నాన్న ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఏ సినిమా కోసం తెలుగు నేర్చుకుంటుందో తెలియదు కానీ మృణాల్ ఓన్ డబ్ చెబితే మాత్రం ఆ పాత్రకు మరింత అందం వస్తుందని చెప్పొచ్చు. డిసెంబర్ లో క్రిస్ మస్ రేసులో హాయ్ నాన్న మరో రెండు వారాల్లో అంటే 2024 సంక్రాంతికి విజయ్ దేవరకొండ సినిమాతో మృణాల్ ప్రేక్షకులను మరోసారి తన బుట్టలో వేసుకునేందుకు రాబోతుంది. ఈ రెండు సినిమాలు ఆమెకు ఎలాంటి ఫలితాన్ని అందిస్తాయన్నది చూడాలి.


## ఈ వినాయక చవితి నుండి "హనుమాన్" ప్రమోషన్స్!




టాలీవుడ్ యంగ్ నటుడు తేజ సజ్జ ప్రధాన పాత్రలో, టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ రచన, దర్శకత్వంలో తెరకెక్కుతున్న సూపర్ హీరో ఫిల్మ్ హనుమాన్. ఈ చిత్రం ను వచ్చే ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. లేటెస్ట్ న్యూస్ ఏంటంటే, ఈ సినిమా కి సంబందించిన ప్రమోషన్స్ ను ఈ వినాయక చవితి పండుగ నుండి షురూ చేయనున్నారు. ఇదే విషయాన్ని డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సోషల్ మీడియా వేదిక గా వెల్లడించారు. అమృత అయ్యర్, వరలక్ష్మి శరత్ కుమార్, వినయ్ రాయ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

# ఒక్కటైన ప్రేమ జంట..!





రీల్ లైఫ్ హీరో హీరోయిన్ సినిమాలో ప్రేమించుకోవడం పెళ్లి చేసుకోవడం కామనే కానీ అది రియల్ లైఫ్ లో కూడా కొనసాగిస్తే ఆడియన్స్ థ్రిల్ అవుతారు. సినిమాలో పరిచయం ప్రేమగా మారి హీరో అశోక్ సెల్వన్ హీరోయిన్ కీర్తి పాండియన్ లు పెళ్లితో వారి బంధాన్ని బలం చేసుకున్నారు. వీరిద్దరి మ్యారేజ్ ప్రస్తుతం కోలీవుడ్ మీడియాలో సందడి చేస్తుంది. దశాబ్ద కాలంగా నటుడిగా తనకు వచ్చిన పాత్రలను చేస్తూ వచ్చిన అశోక్ సెల్వన్ సోలో హీరోగా మారి రకరకాల ప్రయోగాలు చేస్తున్నాడు. తను చేస్తున్న సినిమాలు నక్సెస్ అవడంతో డిమాండ్ కూడా పెరిగింది. నటుడిగానే కాదు నిర్మాతగా కూడా తన సినిమాను తానే నిర్మించుకునే రేంజ్ కి వెళ్లాడు అశోక్ సెల్వన్. అశోక్ సెల్వన్ నటించిన బ్లూ స్టార్ సినిమాలో కీర్తి పాండియన్ హీరోయిన్ గా నటించింది. ఆ సినిమా షూటింగ్ లోనే వీరి ప్రేమ చిగురించింది. సినిమా పూర్తయింది వీరిద్దరు పెళ్లి రెడీ అయ్యారు. ఇద్దరు తమ కుటుంబ సభ్యుల అంగీకారం తో సంప్రదాయబద్ధంగా పెళ్లి చేసుకున్నారు. కోలీవుడ్ లో స్టార్ హీరోలు ప్రముఖులు కూడా అశోక్ సెల్వన్ కీర్తి లకు గ్రీటింగ్స్ చెబుతున్నారు. అశోక్ సెల్వన్ తెలుగులో నిన్నిలా నిన్నిలా సినిమా చేశాడు. ఆ సినిమా కూడా ప్రేక్షకులను అలరించింది. తెలుగులో విశ్వక్ సేన్ చేసిన ఓరి దేవుడా సినిమా మాత్రుక ఓ మై కడవులే సినిమాలో హీరోగా చేశాడు అశోక్ సెల్వన్. తన సినిమాలకు తెలుగులో కూడా డిమాండ్ ఉందని తెలుసు పేకమేడ సినిమాతో తెలుగులో కూడా తన టాలెంట్ చూపించడానికి సిద్ధమయ్యాడు అశోక్ సెల్వన్.

## మాస్టర్ కీ టీవీ ఛానల్

**మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం**

**మీ వార్తకు మీరే యజమాని..!**

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.